http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 29 అక్టోబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## జూబ్లీహిల్స్ బై పోల్‌కు
# సర్వం సిద్ధం

- 127 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- నియోజకవర్గం వ్యాప్తంగా 127 పోలింగ్ కేంద్రాల్లో 407 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు
- ఒక్కో పోలింగ్ బూత్‌కి నాలుగు చొప్పున 1,628 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు సిద్ధం
- ఉప ఎన్నికలో భాగంగా 509 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్లు సిద్ధం




హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా 127 పోలింగ్ కేంద్రాల్లో 407 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్‌కి నాలుగు చొప్పున 1,628 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు. అదనంగా 20 శాతం బ్యాలెట్ యూనిట్లను సిద్ధంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికలో భాగంగా 509 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే ఈవీఎంల ర్యాండమైజేషన్ - మిగతా3లో



## ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా
# పాకిస్థాన్‌లోని లాహోర్

- నగరంలో 329గా నమోదైన ప్రమాదకర ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో కరాచీ
- పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా నెలకొన్న ప్రజారోగ్య సంక్షోభం
- తీవ్ర ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్న నిపుణులు
- ఇళ్లకే పరిమితం కావాలని ప్రజలకు అధికారుల సూచన

## అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్
# తయారు చేయాలి



- సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపై సీఎం సమీక్ష..
- శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలి
- తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు
- బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలి

హైదరాబాద్


తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం - మిగతా3లో



## తీరానికి చేరువవుతున్న మొంథా..
## భారత రైల్వే శాఖ అప్రమత్తం

- తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలి
- తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

## హైదరాబాద్‌కు
# హాలీవుడ్‌ను రప్పిస్తాం



- సినీ టికెట్ ధరల పెంపుపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలి: సీఎం రేవంత్
- సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలు నిర్మిస్తా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- 'హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీలో, హైదరాబాద్‌లో.. షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం
- సినీ కార్మికుల కోసం ప్రభుత్వం తరఫున చేయగలిగిన పనులు చేస్తా.

హైదరాబాద్

భారత్ ఫ్యూచర్ సిటీలో సినీపరిశ్రమకు ప్రాధాన్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలు నిర్మిస్తానని ఉద్ఘాటించారు. సినీ కార్మికుల పిల్లలకి ఉచితంగా చదువు చెప్పిస్తామని నొక్కిచెప్పారు. సోమవారం) యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్‌లో సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని సినీ ప్రముఖులు సన్మానించారు. సీఎం రేవంత్‌రెడ్డి సన్మాన సభకు సినీ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో - మిగతా3లో



## ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం

- ఇక జీవిక పథకం కింద ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు
- గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నాయకత్వం వహించే మహిళల కోసం జీవిక అనే పథకం అమలు
- దినికింద పని చేసేవారిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు

## మొంథా ఎఫెక్ట్..
## తెలంగాణలో మూడురోజులు
# భారీ వర్షాలు

- ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్..!
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలు
- గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల ప్రపంచవేగంతో గాలులు



హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొథా ప్రభావంతో తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. మొంథా తుఫాను గడిచిన 6 గంటలుగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతున్నదని.. ప్రస్తుతం ఏపీలోని మచిలీపట్నానికి 110 కిలోమీటర్లు, కాకినాడకు 190, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని చెప్పింది. ఈ రాత్రికి కాకినాడ తీరంలో తుపాను తీరం దాటే ఛాన్స్ ఉందని.. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల ప్రపంచవేగంతో గాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మూడు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ - మిగతా3లో



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- 8వ కేంద్ర వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు
- నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ
- దేశ ఆర్థిక పరిస్థితి, రాష్ట్రాలపై ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోనున్న సంఘం
- సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం
- 2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం

# ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం

**పట్నా:** బిహార్‌లో మ్యానిఫెస్టో వేడి షురూ అయ్యింది. బిహార్ రాష్ట్రంలో ప్రతిపక్ష ఇండియా కూటమి మంగళవారం(అక్టోబర్ 28వ తేదీ) తమ మ్యానిఫెస్టోను ప్రకటించింది. ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అనే అంశాన్ని మ్యానిఫెస్టోలు చేర్చింది. తాము గెలిస్తే ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాఘట్ బంధన్(మహా కూటమి) సీఎం అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు మ్యానిఫెస్టో విడుదల చేసిన ఆయన.. తమ కూటమి గెలిచిన పక్షంలో 20 రోజుల్లోపే ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అదే అంశాన్ని మ్యానిఫెస్టోలో చేర్చామన్నారు. ఇక జీవిక పథకం కింద ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇస్తామన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నాయకత్వం వహించే మహిళల కోసం జీవిక అనే పథకం అమలు చేస్తున్నారు. దీనికింద పని చేసేవారిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు ఇస్తామన్నారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతల్లో (నవంబర్ 6, 11) జరుగుతుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి.



**27 మంది తిరుగుబాటు నేతల బహిష్కరణ**

రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) తాజాగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాల ఆరోపణలపై 27 మంది నేతలను పార్టీ నుండి ఆరేళ్లపాటు బహిష్కరించింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన అధికారిక ప్రకటన ప్రకారం ఈ జాబితాలో వివిధ నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీకి దిగిన లేదా అధికారిక ఆర్‌జేడీ అభ్యర్థులను వ్యతిరేకిస్తున్న నేతలు ఉన్నారు.

**20 నెలల్లోనే..**

నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింతగా రాజుకుంటోంది. అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)ప్రతిపక్ష మహాఘట్ బంధన్.. రెండూ కూడా పరస్పరం తీవ్ర విమర్శలు చేసుకుంటున్నాయి. అదే సమయంలో ప్రజలకు హామీలను కూడా గుప్పిస్తున్నాయి. రెండు రోజుల క్రితం పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కేవలం 20 నెలల్లో బీహార్‌ను నంబర్ వన్ చేస్తామని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది.

ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. వేతన సంఘం ఒక తాత్కాలిక వ్యవస్థలా పనిచేస్తుంది. ఇందులో ఒక ఛైర్‌పర్సన్, ఒక పార్ట్‌టైమ్ సభ్యుడు, ఒక మెంబర్-సెక్రటరీ ఉంటారు. ఈ కమిషన్ తన నియామకం జరిగిన తేదీ నుంచి 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే, తుది సిఫార్సులకు ముందే మధ్యంతర



నివేదికలు కూడా ఇచ్చే వెసులుబాటును కల్పించారు. సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ నిర్దేశించింది. దేశ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ ఆవశ్యకత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల లభ్యత వంటి అంశాలను పరిశీలించనుంది. అలాగే, ఈ సిఫార్సుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందో కూడా అంచనా వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ రంగంలోని ఉద్యోగుల జీతభత్యాలు, పని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాల్సి ఉంటుంది. సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలను సమీక్షించి, వాటిలో మార్పులను సూచించడం ఈ కమిషన్ ప్రధాన విధి. ఈ క్రమంలో, 8వ వేతన సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘాన్ని 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయగా, దాని సిఫార్సులను ప్రభుత్వం 2016 జనవరి నుంచి అమలు చేసిన విషయం తెలిసిందే. 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వం 2025 జనవరిలో ప్రకటన చేసింది. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందుకు సాగనుంది.

# ఆరెస్సెస్ కార్యకలాపాలపై ఆంక్షలు.. సిద్ధరామయ్య ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

**ఆరెస్సెస్ కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు**

**రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించిన హైకోర్టు**

**తదుపరి విచారణ 17వ తేదీకి వాయిదా**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు సంస్థలు, సంఘాలు తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేసింది. ఈ మేరకు అక్టోబర్ 18న కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే



చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాలను ఆదేశించింది. అయితే రాష్ట్రంలో ఆరెస్సెస్‌ను నిషేధించే ఉద్దేశంతో సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

# ‘భజనలో.. గోల్డ్ మెడల్ నీకేపో!’

ఒకవేళ భజన అనే పోటీ గనుక ఒలింపిక్స్‌లో ఉండి ఉంటే.. పాకిస్తాన్‌కు కచ్చితంగా ఆ పోటీల్లో గోల్డ్ మెడల్ వచ్చి తీరేదేమో!. విన్నర్ పోడియంలో ఎవరికీ అందనంత ఎత్తులో ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉండి ఉండేవారేమో!.. ఈ మాటలు అంటోంది ఆ దేశ మాజీ దౌత్యవేత్త హుస్సేన్ హక్కానీ. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై విపరీతమైన ప్రశంసలు గుప్పించాడు. కంబోడియా-థాయ్‌లాండ్ మధ్య తాజాగా కౌలాలంపూర్ ట్రంప్ సమక్షంలో శాంతి ఒప్పందం కుదరింది. ఈ నేపథ్యంలో.. శాంతి, స్థిరత్వానికి కృషి చేసే నాయకుండంటూ పాక్ ప్రధాని విపరీతమైన పొగడ్తలు గుప్పించారు. మొన్న గాజా శాంతి ప్రణాళిక.. ఇప్పుడేమో ఇది. మధ్యప్రాచ్యం, దక్షిణాసియాలో శాంతి కోసం ట్రంప్ చేసిన కృషి ప్రపంచాన్ని రక్షించింది. లక్షల మంది ప్రాణాలు



పోకుండా నిలబెట్టింది అని షెహబాజ్ పేర్కొన్నారు. దీనిపై పాకిస్తాన్ మాజీ అమెరికా రాయబారి హుస్సేన్ హక్కానీ, షెహబాజ్ షరీఫ్‌పై వ్యంగ్యంగా స్పందించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ట్రంప్‌ను పొగడటంలో ఒలింపిక్ గోల్డ్ మెడల్ గెలిచే స్థాయిలో ఉన్నారంటూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఫరీద్ జకారియా వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. ‘ఇది ఒలింపిక్ క్రీడ అయితే, షరీఫ్ పోడియం మీద గోల్డ్ మెడల్‌తో నిలిచేవారు అని అన్నారు. ఈజిప్ట్‌లో జరిగిన గాజా శాంతి సదస్సులోనూ షరీఫ్ ట్రంప్‌ను విపరీతంగా పొడిగారు. ట్రంప్‌ను శాంతి పురుషుడిగా అభివర్ణిస్తూ నోబెల్ శాంతి బహుమతికి అర్హుడంటూ మాట్లాడారు. ఆ సమయంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ చిత్రమైన హావభావాలు ప్రదర్శించడం విపరీతంగా వైరల్ అయ్యింది. షరీఫ్ మాటలతో కడుపు నిండిపోయిన ట్రంప్ ‘ఇక మాట్లాడేం లేదని, ఇంటికి వెళ్లిపోదాం’ అంటూ వ్యంగ్యంతో స్పందించడం మరో కొసమెరుపు. అయితే షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలను పాక్ పౌరులే భరించలేకపోయారు. అంతలా దిగజారి పొగడాల్సిన అవసరం ఏముందంటూ.. ప్రధానిని తిట్టిపోశారు కూడా.

## తీరానికి చేరువవుతున్న మొంథా.. భారత రైల్వే శాఖ అప్రమత్తం



‘మొంథా’ తుఫాను ముంచుకొస్తుండటంతో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాల్లో, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితోపాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలన్నారు. తుఫాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు. తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టంచేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుఫాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించాలని పేర్కొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా పాకిస్థాన్‌లోని లాహోర్



పాకిస్థాన్‌లోని లాహోర్ నగరం మరోసారి వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మంగళవారం దట్టమైన పొగమంచు (స్మాగ్) నగరాన్ని కమ్మేయడంతో, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. స్విస్ ఎయిర్ క్వాలిటీ మానిటర్ ‘ఐక్యూఎయిర్’ ప్రకారం, మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో లాహోర్ వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 329గా నమోదైంది. అంతకుముందు ఉదయం లాహోర్ ఏక్యూఐ 424 వద్ద ఉందని, ఆరోగ్యానికి అత్యంత హానికరమైన పీఎం 2.5 కణాల స్థాయి 287గా నమోదైందని పాకిస్థాన్ పత్రిక ‘ది న్యూస్ ఇంటర్నేషనల్’ నివేదించింది. లాహోర్‌తో పాటు, కరాచీ నగరం కూడా ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ ఏక్యూఐ 174గా రికార్డయింది. ఈ స్థాయిలో కాలుష్యానికి ఎక్కువసేపు గురికావడం వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, స్ట్రోక్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పాకిస్థాన్‌కు చెందిన ‘డాన్’ పత్రిక కథనం ప్రకారం, అల్లామా ఇక్బాల్ టౌన్‌లోని సిటీ స్కూల్ వద్ద ఏక్యూఐ 505గా నమోదయింది. ఇది అత్యవసర ఆరోగ్య హెచ్చరిక స్థాయికి సమానం. ఫౌజీ ఫర్టిలైజర్ పాకిస్థాన్ పరిశ్రమ వద్ద ఏక్యూఐ 525గా రికార్డవగా, ఈ ప్రాంతాల్లోని లక్షలాది మంది ప్రాణాంతకమైన గాలిని పీలుస్తున్నారని స్పష్టమవుతోంది. ఈ స్మాగ్ ఎమర్జెన్సీతో పంజాబ్ ప్రావిన్స్‌ను అప్రమత్తం చేశారు. ఫైసలాబాద్, ముల్తాన్ నగరాల్లో ఏక్యూఐ వరుసగా 439, 438గా నమోదైంది. దీంతో పంజాబ్‌లో ప్రజారోగ్య సంక్షోభం నెలకొంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి ఏటా పొగమంచు, వాహన, పారిశ్రామిక కాలుష్యం, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల లాహోర్‌లో ఈ విపత్తు పునరావృతమవుతోంది.

## ఘోర విమాన ప్రమాదం.. 12మంది దుర్మరణం

**నైరోబి:** కెన్యాలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 12మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం కెన్యాలోని క్వాలే కౌంటీలో విమానం కూలింది. పర్యాటకులతో ప్రయాణిస్తున్న విమానం డయాని నుండి మాసాయి మారాలో



కిచ్వా టెంబోకు బయలుదేరింది. అయితే బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింది. విమాన ప్రమాదాన్ని కెన్యా పౌర విమానయాన అథారిటీ (కేసీఏఏ) ధృవీకరించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. ‘డయాని నుండి కిచ్వా టెంబోకు వెళుతున్న 5%-జజూ% రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన విమానం ఉదయం 8.30 గంటల సమయంలో కూలిపోయింది. విమానంలో 12మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు , దాని ప్రభావాన్ని నిర్ధారించేందుకు ప్రభుత్వ అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లారు’ అని కెన్యా సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకటనలో పేర్కొంది. పోలీసుల ప్రకారం.. విమాన ప్రమాదంలో మరణించిన 12 మంది ప్రయాణికులు పర్యాటకులని తేలింది. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాన్ని పరిశీలించడానికి,దర్యాప్తు చేయడానికి ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సంఘటనా స్థలానికి చేరుకున్నాయని కేసీఏఏ డైరెక్టర్ ఎమిలే ఎన్.రావు తెలిపారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడినప్పటికీ, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ విషాదం చోటు చేసుకుందని స్థానిక మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఉదయం నుండి, తీరప్రాంతం పొగమంచు, మేఘాలతో కప్పబడి ఉండటం వల్ల పైలట్ నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ కథనాల్లో హైలెట్ చేశారు.

అగ్నిధార

## ఎల్ అండ్ టీ స్వాధీనం వెనుక...

# బ్యాక్ డోర్ పాలిటిక్స్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఆర్థిక విధానాలపై తీవ్ర విమర్శలు చేసింది. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగానే మిగులు బడ్జె ట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆరోపించింది. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పరిపాలన.. తీసుకుంటున్న నిర్ణయాలు అటు రాజకీయ విశ్లేష కుల నుంచి, ఇటు ప్రజల నుంచి విమర్శలకు తావిస్తు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణి ఆర్థిక నియంత్రణ లేమి, రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు అద్దం పడుతుంది. ఈ దిశగా హైదరాబాద్ మెట్రో రైల్ అంశంలో తెలంగాణ ప్రభు త్వం తాజాగా తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి వరకు లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్‌అండ్‌టీ) ఆధ్వర్యంలో కొనసాగిన మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.దీంతో రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 30 వేల కోట్ల అప్పుల భారాన్ని మోపిందనే ఆరోపణలు విని ‌స్తున్నాయి. అయితే మెట్రో రైల్ స్వాధీనం చేసుకోవడంతో పరోక్షంగా ప్రజలపై వేల కోట్ల అప్పుల భారాన్ని మోపిన ప్రభుత్వం త్వరలోనే ప్రత్యక్షంగా ప్రజల జేబులు గుల్ల చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బస్సు ఛార్జీలు పెంచిన రేవంత్‌రెడ్డి సర్కార్, ప్రస్తు తం అనివార్యంగా మెట్రో టికెట్ ఛార్జీలను పెంచనున్నట్టు అధికార వర్గాల నుంచి సంకేతాలు వస్తున్నాయి.

2017లో పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకున్న ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఆపరేషన్లు చేపట్టింది. కానీ ఇప్పుడు ఆ ఒప్పందాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదొక 'బ్యాక్‌డోర్ డీల్' అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే మెట్రో రైల్ నుంచి ఎల్ అండ్ టీ సంస్థను తప్పించడం ద్వారా ప్రజలపై వేల కోట్ల భారం తప్పదంటున్నారుప్రభుత్వం మొత్తం ప్రాజెక్ట్‌ను స్వాధీనం చేసుకుంటే భయంకర నష్టాలు తప్పవని, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ఒక వారం ముందే సూచించింది. కానీ ఆ హెచ్చరికలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎల్ అండ్ టీ భారీ నష్టాల్లో ఉన్నప్పటికీ పెనాల్టీ లేకుండా ఒప్పందాన్ని ముందుగానే ముగించుకోవడమంటే కార్పొరేట్ సంస్థకు నష్టం రాకుండా ప్రభుత్వమే కాపాడిందని విజయక్రాంతి విమర్శించింది. ప్రజల సొమ్ముతో ప్రైవేట్ సంస్థలను కాపాడే కొత్త మోడల్ ఇది అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నా రు. సచివాలయ అధికారుల సమాచారం ప్రకారం.. ఎల్ అండ్ టీ లాభాలు కరోనా తర్వాత కూలిపోయాయి. మెట్రో ప్రయాణికుల సంఖ్య కూడా కరోనా పరిస్థితి ముందు కంటే ప్రస్తుతం 30 శాతం తగ్గింది. పైగా కొత్త మార్గాల విస్తరణలో జాప్యం జరగడం, అధిక నిర్వహణ వ్యయాలు ఎల్ అండ్ టీ సంస్థను ఆర్థికంగా భయపెట్టాయి. మెట్రో ప్రాజెక్ట్‌లో ఎల్ అండ్ టీ పెట్టిన రూ. 14,000 కోట్ల ఈక్విటీ జాప్యం, భూసేకరణ వివాదాలు, టికెట్ ధరల పరిమితి కారణంగా క్రమంగా నష్టాలబాట మొదలైంది. 2025 మధ్య నాటికి సంస్థ నష్టాలు భరించలేమంటూ ప్రాజెక్ట్ నుంచి బయటకు రావ డానికి ప్రభుత్వంతో సంప్రదింపులు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అక్టోబర్ 18న కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా ఆస్తిని ప్రజలకే తిరిగి ఇవ్వడమంటూ ప్రాజెక్ట్ స్వాధీనం చేసుకుంది. కానీ ఒప్పందంలోని షరతులు పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఎల్ అండ్ టీ లాభాలను తిరిగి వసూళ్లు, పనితీరు లోపాలపై జరిమానా వంటి అంశాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి.దీంతో ఎల్ అండ్ టీ సంస్థ పెద్దగా నష్టమేమీ లేకుండా, పరిహారం కూడా తీసుకుని ప్రాజెక్టు నుంచి వైదొలగింది. ప్రభుత్వం మాత్రం మొత్తం నష్టాన్ని భరించేందుకు అంగీకరించింది. ఇది ప్రైవేట్ సంస్థల లాభాలకు ప్రజల డబ్బుతో రక్షణ కల్పించడమేనని, ఇది ఆ సంస్థకు ప్రభుత్వమే ఇచ్చిన గోల్డెన్ ఎగ్జిట్ అని విశ్లేషకులు చెబుతున్నారు.

**మెట్రో నష్టం.. ప్రజలపై భారం...**

రవాణా శాఖ అధికారుల సమాచారం ప్రకారం జీహెచ్‌ఎంసీ ఎన్నికల తర్వాత ప్రజలకు ప్రభుత్వం భారీ షాక్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు రూ.10-60 మ ధ్య ఉన్న మెట్రో ఛార్జీలు డిసెంబర్ నాటికి 50- 100 శాతం పెరగవచ్చని సమాచారం. దీం తో 10 కిలోమీటర్ల ప్రయాణం ఇప్పటి రూ. 40 నుంచి నేరుగా రూ. 80కు ఎగబాకే అవకాశం ఉంది. మెట్రోలో రోజూ ప్రయాణించే 5 లక్షల ప్రయాణికులకు ఇది పెద్ద దెబ్బగా మారుతుంది.రోజువారీ కూలీలు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులందరూ ఈ భా రాన్ని మోయాల్సిందే. 'ద్రవ్యోల్బణం పేరిట సెప్టెంబర్‌లో ఇప్పటికే బస్సు ఛార్జీలు 25 శాతం పెం చారు. ఇప్పుడు మెట్రో కూడా పెంచితే మే మేం చేయాల'ని ఒక ప్రయాణికురాలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధనవం తుల రక్షణ కో సం పేదల జేబులు కొల్లగొడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. 2023లో ఎన్నికల సమయంలో 'ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యం..అని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అదే ప్రజలపై మెట్రో అప్పుల భారం మోపుతున్నారని విమర్శకులు చెబుతున్నారు. 69 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్--1, ట్రాఫిక్ జామ్‌లతో ఉక్కిరిబిక్కిరవుతున్న నగరానికి ఊపిరి అందిం చాలనే లక్ష్యంతో ప్రారంభమైంది. కానీ ఎల్ అండ్ టీ నిర్వహణలో అది 'నష్టాల కేంద్రం'గా మారింది.కేసీఆర్ హయాం లో భూ స్కాంలు, కరోనా సమయంలో పనులు ఆగిపోవడంతో రూ.14,000 కోట్లు గా ప్రారంభమైన ప్రాజెక్ట్ వ్యయం, క్రమంగా రూ. 18,000 కోట్లకు ఎగబాకింది. పీపీపీ మోడల్‌ను 'ఇన్నోవేటివ్ సొల్యూషన్'గా మొ దట్లో కొనియాడినప్పటికీ వాస్తవానికి అదే ఈ ప్రాజెక్ట్‌ను కుదేలుచేసింది. ఎల్ అండ్ టీకి ఆదాయంలో 90 శాతం వాటా ఇస్తూ 'బ్రేక్ ఈవెన్' అయిన తర్వాత 70-30 నిష్పత్తిలో వాటా అనే షరతు పెట్టారు. కానీ ఆ బ్రే క్ ఈవెన్ అసలు రాలేదు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయం తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టంగా మారబోతోందని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ఈ టేకోవర్ ద్వారా ఎల్ అండ్ టీ సంస్థ నష్టాలను ప్రభుత్వం భరిస్తోంది. అయితే దీని ద్వారా రూ. 55 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని అంచనా కాగా, అదనంగా ఎల్ అండ్ టీ తీసుకున్న రూ. 13,000 కోట్ల రుణభారం కూడా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ భుజాలపై పడనుంది.దీనికి తోడు ఒప్పందం ముందుగానే రద్దు చేసుకున్నందుకుగాను ఎల్ అండ్ టీ సంస్థకు ప్రభుత్వం మరో రూ. 2,000 కోట్లు పరిహారంగా చెల్లించనుంది. మొత్తం మీద, మొదటి దశలోనే రూ. 70 వేల కోట్లకు పైగా భారమని అధికారులు వెల్లడిస్తున్నారు. కానీ ఈ నష్టం ఇంతటితో ఆగదని, ప్రాజెక్ట్ నిర్వహణ, సంరక్షణ, వడ్డీ చెల్లింపులు, ఖర్చులు కలిపి రాబోయే 40 ఏళ్లలో అదనంగా మరో రూ. 50 వేల కోట్లకు పైగా భారమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దీనిని ఒక తరం ప్రజలపై నెమ్మదిగా అమలయ్యే ఆర్థిక దోపిడీగా విమర్శకులు అభివర్ణిస్తున్నారు. మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడం ద్వారా ఎదురయ్యే ఆర్థిక ప్రతికూలతలు తక్షణమే కనిపిస్తున్నాయి. మెట్రో రైళ్లు కొనసాగించడమే కాకుండా, ఓల్డ్ సిటీ, శంషాబాద్ వరకు ఫేజ్--2 విస్తరణకు కావాల్సిన నిధుల కోసం ప్రభుత్వం 2026 నాటికి మరో రూ. 15,000 కోట్లు అప్పు తీసుకోవాల్సి వస్తుంది. కానీ ఇక్కడే అసలు సమస్య ఉంది. ఎల్ అండ్ టీ తన ఏఏఏ క్రెడిట్ రేటింగ్, బ్రాండ్ వాల్యూతో కేవలం 6.5 శాతం వడ్డీతోనే రుణాలు పొందేది.కానీ ఇప్పటికే రూ. 3 లక్షల కోట్లకు చేరుకున్న రాష్ట్ర అప్పులు కారణంగా బ్యాంకులు ఇప్పుడు 11 శాతం వడ్డీని ప్రభుత్వం నుంచి డిమాండ్ చేస్తున్నాయి. వడ్డీ రేటులో ఉన్న 4.5 శాతం తేడాతో ప్రతి ఏడాది రాష్ట్ర ఖజానా నుంచి రూ. 700 కోట్లు అదనపు వడ్డీగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే లోపాలున్నప్పటికీ ఎల్ అండ్ టీ సంస్థలో మెట్రో రైల్ నిర్వహణ వ్యవస్థను సాంకేతికత ఆధారంగా, క్రమపద్ధతిలో, తక్కువ సిబ్బందితో నడిచేది.కానీ ఇప్పుడు ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో పాలన ఆలస్యం, అధికారుల జోక్యం వంటి అంశాలు నిర్వహణను మరింత కష్టతరం చేస్తాయని నిపుణుల అంచనా వేస్తున్నారు. ప్రాథమిక ఆడిట్ నివేదికల ప్రకారం.. ప్రభుత్వ నిర్వహణలో 20-25 శాతం అదనంగా నిర్వహణ నష్టం వాటిల్లుతుందని స్పష్టమవుతున్నది. అంటే ప్రతి ఏడాది రూ. 1,500 కోట్ల నష్టం వస్తుంది. కానీ మెట్రో ఆదాయం మాత్రం రూ. 800 కోట్ల వద్దే స్థిరంగా ఉంది. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు నవంబర్ 2025లో జరగనున్న తరుణం లో ఈ టేకోవర్ ప్రకటించడం రాజకీయంగా పెద్ద వ్యూహం అని విశ్లేష కులు అంటున్నారు. నాయకత్వం బలంగా ఉందనే మేజెస్ ఇవ్వడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నా రు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఓట్లు వేసిన తర్వాత టికెట్ ధరల పెంపు నిర్ణయాన్ని వెల్లడించనున్నారు. కానీ ఓటర్లు మౌనంగా లేరు. సోషల్ మీ డియా అంతా మెట్రోస్కామ్ హ్యాష్‌ట్యాగ్‌లతో వైరల్ అవుతున్నది. ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రంలో ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ సమస్య కాదని, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికల వైఫల్యానికి ప్రతీక అని నిపుణులు అభిప్రా యపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర అప్పు-జీఎస్‌డీపీ నిష్పత్తి 35 శాతం దాటే దశలో ఉంది. ఈ టేకోవర్ తరువాత ఆ నిష్పత్తి మరింత పెరుగుతుంది. సామాజిక సంక్షేమ పథ కాలకు కేటాయింపులు తగ్గిపోవడం, మెట్రోవిస్తరణ కలలు వాయిదా పడడం తప్పదని హెచ్చరిస్తున్నారు.మెట్రో ప్రాజెక్టు కింద ఇప్పుడున్న ఆస్తులు ఏమౌతాయోనన్న ఆందోళన కూడా నగరవాసుల్లో వ్యక్తమవు తున్నది. కానీ మరోవైపు ఎల్‌అండ్ టీ మాత్రం లాభపడింది. మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ప్రకటన వెలువడగానే ఎల్‌అండ్‌టీ కంపెనీ షేర్ విలు వ 2 శాతం పెరిగింది. దీనిని క్లీన్ ఎగ్జిట్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జీహెచ్‌ఎంసీ ఎన్నికల తర్వాత ప్రజలకు ప్రభుత్వం భారీ షాక్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు రూ. 10-60 మధ్య ఉన్న మెట్రో ఛార్జీలు డిసెంబర్ నాటికి 50-100 శాతం పెరగవచ్చని సమాచారం. దీంతో 10 కిలోమీటర్ల ప్రయాణం ఇప్పటి రూ. 40 నుంచి నేరుగా రూ. 80కు ఎగబాకే అవకాశం ఉంది. మెట్రోలో రోజూ ప్రయాణించే 5 లక్షల ప్రయాణికులకు ఇది పెద్ద దెబ్బగా మారుతుంది. రోజువారీ కూలీలు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులందరూ ఈ భారాన్ని మోయాల్సిందే.ద్రవ్యోల్బణం పేరిట, సెప్టెంబర్‌లో ఇప్పటికే బస్సు ఛార్జీలు 25 శాతం పెంచారు. ఇప్పుడు మెట్రో కూడా పెంచితే మేమేం చేయాల'ని ఒక ప్రయాణికురాలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధనవంతుల రక్షణ కోసం పేదల జేబులు కొల్లగొడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2023లో ఎన్నికల సమయంలో 'ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యం.. అని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అదే ప్రజలపై మెట్రో అప్పుల భారం మోపుతున్నారని విమర్శకులు అంటున్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు నవంబర్ 2025లో జరగనున్న తరుణంలో ప్రభుత్వం మెట్రో టేకోవర్ ప్రకటించడం రాజకీయంగా పెద్ద వ్యూహం అని విశ్లేషకులు అంటున్నారు.

## జూబ్లీహిల్స్ బై పోల్‌కు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

పూర్తై పోయిందన్నారు. ఇక జూబ్లీహిల్స్ బై పోల్ నేపథ్యంలో నేడు నియోజకవర్గానికి కేంద్ర బలగాలు రానున్నాయి. ఏడు కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 1600 మంది లోకల్ పోలీసులతో భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చేసిన ఖర్చుల రిజిస్టర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులకు చూపించాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక బీఆర్ఎస్ తరపున ఆయన సతీమణి మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ తరపున దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నిరుద్యోగుల తరపున మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆస్మా కూడా పోటీలో ఉన్నారు. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది.

## అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**సీఆర్ పాటిల్ లేఖపై చర్చ..**

అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై ఈరోజు జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు సీఎం. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

## మొంథా ఎఫెక్ట్..

## తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు..

-మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గడిచిన 24గంటల్లో ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండతో పాటు పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో 6.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ చెప్పింది.

## హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు రప్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి

నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఒకప్పుడు తెలుగు పరిశ్రమ మదరాసి అని పిలిచేవారని చెప్పుకొచ్చారు. తెలుగు పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించాలని.. ఆనాటి సీఎం మర్రి చెన్నారెడ్డి తీవ్ర కృషి చేశారని తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ వంటి వారిని మర్రి చెన్నారెడ్డి సంప్రదించి హైదరాబాద్‌కు వచ్చేందుకు కృషి చేశారని ఉద్ఘాటించారు. చిత్రపురి కాలనీకి ప్రపంచస్థాయి గుర్తింపునకు ఆనాటి నాయకులు కృషి చేశారు చిత్రపరిశ్రమను ప్రోత్సహించాలని తక్కువ ధరకే స్టూడియోలకు భూములు ఇచ్చామని నొక్కిచెప్పారు. రామానాయుడు, పద్మాలయా, అన్నపూర్ణ స్టూడియోలకు అప్పటి సీఎంలు చౌకగా భూములు కేటాయించారని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

**సినీ కార్మికుల శ్రమ, కష్టం నాకు తెలుసు..**

'కళాకారులను గౌరవించాలని 1964లో నంది అవార్డు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాకారులకు కావాల్సింది డబ్బు కాదు.. జనం కొట్టే చపట్లు.. కప్పే దుప్పట్లు. సినీ కార్మికుల శ్రమ, కష్టం నాకు తెలుసు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళు అవార్డులు ఇవ్వలేదు. మేము అధికారంలోకి వచ్చాక గద్దర్ పేరు మీద సినీ అవార్డులు ఇచ్చాం. హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలి అనేది నా సంకల్పం. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీకి కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా' అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.

**వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు..**

'హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీలో, హైదరాబాద్‌లో.. షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. సినీ కార్మికుల కోసం ప్రభుత్వం తరపున చేయగలిగిన పనులు చేస్తా. సినీ కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం. సినీ కార్మికుల వెల్ఫేర్ ఫండ్‌లో ప్రభుత్వ తరపున రూ.10 కోట్లు డిపాజిట్ చేస్తాం. సినిమా టికెట్లు పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20 శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. సినీ కార్మికుల భవన్ నిర్మాణానికి స్థలం ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. సినీ కార్మికు ల అసోషియేషన్‌తో మాట్లాడి స్థలాలు ఇస్తాం. ఫైటర్స్, సినీ కార్మికుల ప్రాక్టీస్‌కు ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లు చేస్తాం. సినీ కార్మికుల సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు ఉండవు: డీజీపీ శివధర్‌రెడ్డి

**హైదరాబాద్:** పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. "1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారు" అని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. "మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం.

## వందల కోట్ల నుంచి 15 కోట్లకు... పడిపోయిన గులాబీ విరాళాలు



**హైదరాబాద్ :** బెంగాల్లో మమ తకు.. తమిళనాడులో స్టాలిన్ కు, ఏపీలో చంద్రబాబుకు.. అంతకు ముందు జగన్మోహన్ రెడ్డికి ఎవరికీ చేతకాలేదు. వాళ్ల వల్ల కా లేదు.. వాస్తవానికి కుటుంబ పార్టీ లలో.. కనివిని ఎరుగని స్థాయిలో ట్రెండ్ సృష్టించారు కేసీఆర్. అధికారంలో ఉన్నప్పుడు తన పార్టీని ఏకంగా జాతీయస్థాయిలో నిలబెట్టాలని ప్రయత్నం చేశాడు. గాలి మోటార్ లో దేశ మొత్తం తిరిగాడు. అసలు ప్రతిపక్ష కూటమికి తానే ఫండింగ్ చేస్తానని చెప్పాడు. అటువంటి కెసిఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమిత మయ్యాడు. బిడ్డను పార్టీ నుంచి బయటికి పంపించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికలు 0 ఫలితాలు.. అంతే ఇప్పుడు కారు పార్టీని దేకే వాడు లేడు. ఈ మాట అంటున్నది మేం కాదు. ఎన్నికల సంఘానికి స్వయంగా భారత రాష్ట్ర సమితి ఇచ్చిన రిపోర్టు.2023 -2024 కాలానికి భారత రాష్ట్ర సమితికి ఏకంగా 580.52 కోట్లు విరాళాల రూపంలో వచ్చాయి.. ఇందులో ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే భారత రాష్ట్ర సమితికి 495.52 కోట్లు వచ్చాయి. ఇందులో ప్రడెంట్ ఎలక్టో రల్ ట్రస్టు ద్వారా ఏకంగా 85 కోట్లు లభించాయి. 2022 -23 సంవత్సరానికి సంబంధించి భారత రాష్ట్ర సమితికి 683.06 కోట్లు వచ్చాయి. ఇందులో బాండ్ల రూపంలో 529 కోట్లు, ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి 90 కోట్లు.. వివిధ వ్యక్తుల నుంచి 64.3 కోట్లు వచ్చాయి.అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు రావడంతో కారు పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన ఉప ఎన్నికలో కారు పార్టీ దారుణంగా బోల్తా పడింది. దీనికి తోడు ఆ పార్టీ నుంచి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆ పార్టీని పెద్దగా పట్టించుకునే వారు లేకుండా పోయారు. 2024 -25 లో పార్టీకి 15,09,08,141 మాత్రమే వచ్చాయని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.. ఇప్పుడు గులాబీ పార్టీ అధికారంలో లేకపోవడంతో.. కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. అజ్ఞాత వ్యక్తులు విరాళాలు ప్రకటించడం లేదు.. రాజ్యసభ సభ్యత్వం పొందినవారు.. ఇంకా అనేక రకాల మేళు ్ళ పొందినవారు పార్టీని పట్టించుకోవడం లేదు. అందువల్లే గులాబీ పార్టీకి విరాళాలు ఏకంగా 97 శాతానికి పడిపోయాయి.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విరాళాలు ఇవ్వడానికి కాంట్రాక్టర్లు పోటీపడ్డారు. నాయకులు కూడా పోటీపడ్డారు. దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ మాదిరిగా భారత రాష్ట్ర సమితి అధికారిక ఖాతా నిండుగా ఉండేది. నిత్యం డబ్బులు రాకతో కళ కళ లాడుతూ కనిపించేది. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత కెసిఆర్ వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. పార్టీ మొత్తం కేటీఆర్ చేతుల్లోకి వెళ్లిపోయింది. కల్వకుంట్ల కవిత బయటికి వెళ్లిపోయింది. ఒకవేళ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీకి సానుకూల ఫలితం రాకపోతే పరిస్థితి మరో విధంగా ఉంటుంది.

## సంపాదకీయం

# ప్రకృతి వైపరీత్యాలు విధ్వంసం

1971లో ఒడిషాను (అప్పటి ఒరిస్సా) అతలాకులం చేసిన తుఫాను, ప్రకృతి ప్రతాపానికి నిదర్శనంగా మిగిలింది. ఈ తుఫాను అత్యంత శక్తిమంతమైనదిగా పరిగణించబడుతుంది. అధిక వేగంతో వీచిన గాలులు, భారీ వర్షాలు, తీరప్రాంతాల్లో భారీ అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వేల మంది మృతి చెందగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వ్యవసాయ భూములు, ఇళ్ళు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తీరప్రాంత వృక్షసంపద, జీవవైవిధ్యం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒడిషా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, పునర్నిర్మాణానికి ఎంతో కాలం పట్టింది. ఆర్థిక నష్టం అంచనాకు అందనిది. 1971లో ఒడిషాను (అప్పటి ఒరిస్సా) అతలాకుతలం చేసిన తుఫాను భారత దేశంలో ప్రకృతి వైపరీత్యాల ప్రతాపాన్ని చాటిచెప్పింది. ఈ తీవ్ర తుఫాను వల్ల ఊహాతీత విధ్వంసం జరిగింది. తుఫాను ఉప్పెన ఒడిశా తీరంలోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది, 10,000 మందికి పైగా మరణించారు. 50,000 పశువులు చని పోయాయి. వందల వేల చెట్లు నేలకూలాయి. తుఫాను 800,000 కంటే ఎక్కువ ఇళ్లను ధ్వంసం చేసింది. రోజుల తరబడి కమ్యూనికేషన్లు, విద్యుత్ లైన్లు తెగిపోవడంతో విపత్తు వార్త బయటి ప్రపంచానికి అందకుండా చేశారు. వేలాదిమంది ప్రాణాలు కోల్పోయి, లక్షలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ తుఫానుతో భారీ వర్షాలు, 300 కి.మీ.ల వేగంతో వీచిన గాలులు, తీరప్రాంతాల్లో అతిపెద్ద అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వ్యవసాయ భూములు, ఇళ్ళు, తీరప్రాంతంలో ఉన్న వృక్ష సంపద, జీవవైవిధ్యం తీవ్రంగా నష్టపోయాయి. ఒడిషా ఆర్థిక వ్యవస్థ ఈ తుఫాను ప్రభావం నుంచి కోలుకోవడానికి సంవత్సరాల సమయం పట్టింది. ఈ సంఘటన అనంతరం, విపత్తుల నిర్వహణలో ముందస్తు చర్యలు, అవగాహన, పునర్నిర్మాణ ప్రణాళికలు ఎప్పటికప్పుడు ముమ్మందుకు రావాల్సిన అవసరం స్పష్టమైంది. ప్రకృతి వైపరీత్యాలు అంటే ప్రకృతి సృష్టించే భారీ సంఘటనలు, ఇవి పర్యావరణాన్ని, జీవసారాన్ని, ప్రజల ఆస్తి, ప్రాణాల్ని ప్రభావితం చేస్తాయి. తుపానులు, వరదలు, భూకంపాలు, సునామీలు, కరువు, అగ్నిపర్వతాలు వంటి విపత్తులు మనకు పెద్ద ముప్పుగా నిలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు కాకుండా మానవ చర్యల వల్ల కూడా విపత్తులు సంభవిస్తాయి. ఉగ్రవాదం, యుద్ధాలు, అణు బాంబులు, పరిశ్రమల కాలుష్యం వంటి మానవ నిర్మిత విపత్తులు మన భద్రత, ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారడంతో పాటు, పర్యావరణాన్ని కూడా నాశనం చేస్తాయి. భారతదేశంలో ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవిస్తూనే ఉన్నాయి. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ ప్రకారం గత మూడున్నర దశాబ్దాల్లో భారత్‌లో దాదాపు 431 రకాల ప్రకృతి విపత్తులు సంభవించాయి. ఈ విపత్తుల వల్ల 1,43,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 15 కోట్ల మందికి పైగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావానికి గురయ్యారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, ఈ విపత్తుల కారణంగా భారతదేశ జాతీయ ఆదాయంలో ఏటా సుమారు 2.25 శాతం నష్టం సంభవిస్తోంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం, 20 సంవత్సరాల కాలంలో ప్రకృతి వైపరీత్యాలు భారతదేశంలో సుమారు 7,950 కోట్ల డాలర్ల నష్టాన్ని కలిగించాయి. ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు సన్నాహాలు మరియు విపత్తు నిర్వహణ ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. సహాయ చర్యలను మరింత సమర్థంగా అమలు చేయడానికి ప్రజలలో అవగాహన పెంపొందించాలి. విపత్తుల నిర్వహణ కోసం పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కలిసి ముందడుగు వేయాలి. విపత్తులకు ముందుగానే పునరుద్ధరణ ప్రణాళికలు తయారు చేయడం, ప్రజలకు శిక్షణ ఇచ్చి అప్రమత్తం చేయడం వంటి చర్యలు అవసరం. ప్రపంచవ్యాప్తంగా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్) నిబంధనలు ప్రకృతి పరిరక్షణకు అనేక విభాగాలను అమలు చేస్తుంది. 1991లో భారత ప్రభుత్వం ఈ నిబంధనలు అమలులోకి తెచ్చింది. ఈ నిబంధనలు తీరప్రాంతాలలో నిర్మాణం, పరిశ్రమలు వంటి కార్యక్రమాలకు నిరోధం కల్పిస్తాయి. కానీ, అభివృద్ధి పనుల పేరుతో మడ అడవులు, హరిత వనాలు వంటి ప్రకృతి వనరులను విచ్ఛిన్నం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిర్దిష్ట బడ్జెట్ కేటాయించి, నష్టం అంచనాలలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రకృతి వనరులను కాపాడవచ్చు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు విపత్తు నిర్వహణపై దృష్టి సారించాలి. తీరప్రాంతాలలోని మడ అడవులు, చిత్తడి నేలలు, హరిత వనాలను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల నివారణకు తగిన నిధులను సమకూర్చడం, గ్రీన్ కవర్ ను పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం వంటి చర్యలు అత్యవసరం. ప్రకృతి వైపరీత్యాల పై అవగాహన అవసరం.

# ఇంటర్‌నెట్‌ను ఇం'ధనం'గా వాడుకుందాం

నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్–ఏఐ యుగం వరకు మానవ జీవనశైలిలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ–మెయిల్, ఫేస్‌బుక్, యూట్యూబ్, గూగుల్, ట్విట్టర్, వాట్స్‌యాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి పదాలు చిన్న పిల్లలకు సహితం కంఠస్థం అయ్యాయి. కంప్యూటర్ వ్యవస్థను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచార వితరణ సుసాధ్యం చేయడాన్ని ఇంటర్నెట్‌గా చెప్పుకుంటున్నాం. 'ఇంటర్–కనెక్టెడ్ నెట్‌వర్క్'ను 'ఇంటర్నెట్' అంటున్నాం. ప్రపంచ మానవాళి అరచేతిలో స్మార్ట్‌ఫోన్ రూపంలో వైకుంఠం వెలిసింది. గూగులమ్మ పొట్టలో విశ్వ విజ్ఞానం అంతా దాగి పోయింది. అడిగిందే తడవుగా సమాచారాన్ని మనకు వడ్డిస్తోంది. నేటి "వరల్డ్ వైడ్ వెబ్'ను 1989లో "టిమ్ బెర్నర్ – లీ"లు కనుగొన్నా. పట్నం మేధావి నుంచి పల్లె నిరక్షరాస్యుడి వరకు అందరికీ ఇంటర్నెట్ ఆత్మీయ నేస్తం అయ్యింది. 29 అక్టోబర్ 1969 రోజు తొలిసారి కాలిఫోర్నియా యూనివర్సిటీలో 'చార్లీ క్లైన్'తో కలిసి 'లియొనార్డ క్లీన్‌రాక్' 'ఎల్', 'ఓ' (లాగిన్) అనే ఆంగ్ల అక్షరాలను ఎలక్ట్రానిక్ ఇంటర్నెట్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడం జరిగింది. ఆధునిక మానవుడు అంతర్జాల లేదా ఇంటర్నేట్ సంద్రంలో మునిగి తేలుతున్నాడు. ఇంటర్నేట్ వాడకుండా ఒక గంట గడవడం లేదు. స్మార్ట్‌ఫోన్ మానవ శరీరంలో మరో ఆధునిక అంగం అయ్యింది. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్లలు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. విశ్వాన్ని కుగ్రామంగా మార్చిన ఘనత ఇంటర్నెట్ టెక్నాలజీదే అని నమ్ముతున్నాం. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు అనేక ప్రయోజనాలను పొందుతున్నప్పటికీ పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను కూడా వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది. ఆ సృజనశీల ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏట 29 అక్టోబర్ రోజు ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ అంతర్జాల దినోత్సవం (ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే)" పాటించడం 2005 నుంచి ప్రారంభం అయ్యింది. నేటి 'ఇంటర్నెట్'ను ప్రారంభంలో 'అర్పినెట్' అని పిలిచే వారు. నేటి డిజిటల్–ఏఐ యుగంలో ఇంటర్నెట్‌ను "ఇన్ఫర్‌మేషన్ సూపర్ హైవే" అని పిలవాల్సిన స్థితి రావడం చూస్తున్నాం. ఇంటర్నెట్‌ను శోధించడాన్ని 'సర్ఫింగ్' అని, ఇంటర్నెట్ వినియోగదారులను 'నెటిజెన్' అని, వీడియో కాన్ఫరెన్స్‌ను 'వెబినార్' అని పిలుస్తున్నాం. గూగుల్ సహాయంతో ఒక ప్రశ్నకు 0.2 సెకన్లలో సమాధానాలు పొందుతున్నాం. 1971లో ఈ–మెయిల్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, 1998సో గూగుల్, 2004లో



ఫేస్‌బుక్, 2006లో ట్విట్టర్ అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం గూగుల్‌ను "కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్" అని పిలుస్తున్నాం. అంతర్జాల సంద్రంలో మునిగిన నేటి డిజిటల్ మానవుడు ఎలక్ట్రానిక్ మెయిల్స్, పరిశోధనలు, డైన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, ఈ–విద్య, వీడియో గేమ్స్, స్నేహాలు, ఈ–లైబ్రరీ, కృత్రిమ మేధ, ఆర్థిక – బ్యాంకింగ్ సేవలు, సమాచార వితరణ, వర్క్ ఫ్రం హొమ్, విజ్ఞాన బోధన, లాంటి అనేక ప్రయోజనాలను పొందుతున్నాడు. నేడు విశ్వవ్యాప్తంగా 5.56 బిలియన్ల అంతర్జాల వినియోగదారులు, 5.28 బిలియన్ల స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు, ఇంటర్నెట్ వాడుకునే 68 శాతం ప్రపంచ ప్రజలు ఉన్నారు. నేడు అత్యధికంగా చైనాలో 975 మిలియన్లు, భారత్‌లో 806 మిలియన్లు, యూఎస్‌లో 322 మిలియన్ల అంతర్జాల వినియోగదారులు ఉన్నారు. ప్రతి ఏట ఒక మిలియన్ ఇంటర్నెట్ వినియోగదారులు కొత్తగా చేరుతున్నారు. నేడు ఇంటర్నెట్ సగటు వినియోగం 6 గంటల 42 నిమిషాలు, సోషల్ మీడియా సగటు వినియోగం 2 గంటల 16 నిమిషాల సమయం పడుతున్నది. నిత్యం దాదాపు 350 బిలియన్ల ఈ–మెయిల్స్ పంపడం జరుగుతున్నది. అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 11 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే"పాటించడం కూడా ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి. ఇంటర్నెట్‌తో ఎంతో ప్రయోజనం పొందుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అంతర్జాల వలలో చిక్కి జీవితాలు సర్వనాశనం కూడా కావచ్చని మన అనుభవం స్పష్టం చేస్తున్నది. అంతర్జాల వలయంలో అధిక సమయం మునిగితే ఓపిక నశించడం, ఒంటరితనం, నిద్రలేమి, అనారోగ్య సమస్యలు, కంటి చూపుపై దుష్ప్రభావం, ఏకాగ్రత లోపించడం, దుర్వార్తలను ప్రేరేపించడం, అశ్లీల సైట్స్‌తో భవిష్యత్తు సర్వనాశనం, పనిలో శ్రద్ధ తగ్గడం, స్థూలకాయ సమస్యలు, సైబర్ నేరాలు లాంటివి కలుగుతున్నాయి. ప్రధాన దుర్వినియోగాల్లో సైబర్ బుల్లీయింగ్, ఫిషింగ్ స్కామ్, డాటా బ్రీచింగ్, అనధికారిక చొరబాట్లు, మాల్‌వేర్, ఆన్‌లైన్ గ్రూమింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, ఆన్‌లైన్ ప్రిడేటర్స్, సెక్సిటింగ్, రాన్‌సమ్‌వేర్, సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, ఆన్‌లైన్ అప్పుల వేధింపులు, వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది. వీటి పట్ల అవగాహనలేని యెడల పలు చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని తెలుసుకోవాలి. తగు విధంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ ఇంటర్నేట్‌ను సురక్షితంగా వాడడం నేర్చుకొని భద్రంగా అంతర్జాల వలలో ఆనంద తాండవం ఆడుదాం, విజ్ఞాన వివేకాలను పొందుదాం, ఆన్‌లైన్ మోసగాళ్లకు ముచ్చెమటలు పట్టిస్తూ వారి భరతం పడదాం. ఇంటర్నెట్‌ను విశ్వ మానవాళి ప్రయోజనాలకు వినియోగిస్తూ, అన్ని రంగాల్లో ముందడుగు వేద్దాం.

# మానవాళికి పట్టిపీడిస్తున్న అవినీతి

ఎక్కడ, ఎప్పుడూ చూసినా అవినీతి దుర్వాసనలు గుప్పుమంటున్నాయి. అనాదిగా స్థానిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల వరకు అన్ని విభాగాల్లో/స్థాయిల్లో అవినీతి భూతం రెచ్చిపోతున్నది. వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రుల వరకు అన్ని విభాగాల్లో ఆయా స్థాయిలో అవినీతి చెదలు దేశ శ్రేయస్సును భోంచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని కావాలంటే అమ్యామ్యాలు ముట్టచెప్పాల్సిన అనివార్య అగత్యం ఏర్పడింది. అక్రమార్జనలకు అంతు లేకుండాపోతున్నది. అవినీతి నిరోధక శాఖలు ప్రతి రోజు ఏదో ఒక అవినీతి చేపను వలపన్ని పట్టుకుంటున్నది, తర్వాత అవినీతికి తలవంచి వదిలేస్తున్నది. స్కామ్‌లు, లంచాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ శాఖలో పని జరగాలంటే ముట్టచెప్పాల్సిందే అని ప్రజలు దృఢ అభిప్రాయానికి వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పెంచి పోషిస్తున్న యంత్రాంగాలు, ఆహార సరుకుల కల్తీల లీలలు, నాణ్యతకు తిలోదకాలిస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టపగలే లంచాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు మన ముందు కాలరెగిరేస్తూ కార్లల్లో షికార్లు కొడుతున్నారు. మనిషిలో నైతికతకు గండి పడితే అవినీతి వరదలు ప్రవహిస్తాయని తెలుసుకోవాలి. అవినీతి చెదలుకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం విజిలెన్స్ లేదా అప్రమత్తత విభాగాలను ఎన్ని ఏర్పాటు చేసినా ఆయా శాఖల స్వయం ప్రతిత్తికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ప్రబుద్ధుల్లో చిత్తశుద్ధి లోపించి అనవసర స్వార్థ పూరిత జోక్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమార్కులు వర్ధిల్లడం విచారకరం. భారత కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పని తీరును మెరుగు పరచడం, పారదర్శకత పెంచడం, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, పిర్యాదుల విభాగాలను బలోపేతం చేయడం, ఆరోపణలు గుప్పుమన్నపుడు వెంటనే నిష్పాక్షిక విచారణ జరపడం, విజిలెన్స్ విషయంలో అత్యాధునిక డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏట 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లేదా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్"ను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ వారోత్సవాల్లో భాగంగా దేశ సమగ్రతను కాపాడడం, అవినీతి నిర్మూలన, బంధు ప్రీతి చూపడం, పక్షపాతాన్ని పెంచి పోషించడం, లంచం ఇవ్వడమా కాదు లంచాన్ని తీసుకోవడం కూడా నేరమని అవగాహన పర్చడం కొనసాగుతున్నది. నవ భారతదేశాన్ని నిర్మించడానికి మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించడం, ప్రోత్సహించడం అత్యవసర మని అవగాహన కల్పించడం కొనసాగుతున్నది. 'విజిలెన్స్: మన సమిష్టి బాధ్యత (విజిలెన్స్: అవర్ షేర్డ్ రెస్పాన్సిబులిటీ)" అనే థీమ్‌ను తీసుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. భారత రత్న సర్దార్ వల్లబ్‌బాయ్ పటేల్ జన్మదినాన్ని (31 అక్టోబర్) పురస్కరించుకొని ప్రతి ఏట విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి 'భారతీయుడు' అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళల నిజాయితీ/చిత్తశుద్ధి అత్యున్నత ప్రమాణాల్లో ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలని ప్రజలను కోరుతున్నారు. 'సంతానం కమిటీ" సిఫార్సుల ఆధారంగా దేశ సమగ్రత కాపాడడం, పారదర్శకత పెంచడం, జవాబుదారీతనాన్ని అమలు చేయడం, అవినీతి నిర్మూలన లాంటి ధ్యేయాలతో 1964లో భారత ప్రభుత్వం 'సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లేదా సివిసీ' అనబడే అత్యున్నత ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ కార్యకలాపాల్లో సున్నితమైన ప్రాంతాల్లో సిబ్బంది పర్యవేక్షణ, పిర్యాదుల విచారణ, దుష్ప్రవర్తనలకు ఆస్కారం లేకుండా విధుల నిర్వహణకు సలహాలు ఇవ్వడం, కాంట్రాక్టుల పర్యవేక్షణ/ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లాంటి ప్రధాన విధులతో సివిసీ, ఇతర విజిలెన్స్ శాఖలు పని చేస్తున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోక్సవాల్లో భాగంగా విద్యాలయాల్లో నైతిక ప్రవర్తన ప్రాధాన్య అంశాలను తీసుకొని పలు పోటీలను నిర్వహించడం, విజిలెన్స్ విభాగాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, నైతిక ప్రవర్తన ప్రదర్శించిన సిబ్బందిని సన్మానించడం, విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను సామూహికంగా చేయించడం, దేశ శ్రేయస్సు కోరి నీతి నిజాయితీలను పెంచి పోషించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రాజకీయ నాయకుల్లో నైతిక ప్రవర్తన పెరిగితే ప్రభుత్వ శాఖల్లో కూడా అవినీతి తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేడు మెజారిటీ ఎంఎల్ఎ, ఎంపీలు అవినీతి ఆరోపణల అభియోగాలను ఎదుర్కొంటున్నారు. దీపావళి పర్వదిన వేళల్లో మన జీవితాల్లో వెలుగులు ప్రసరించడానికి నైతిక సమాజ స్థాపన జరగాలని, ప్రతి ఒక్కరు అసలుసిసలైన 'భారతీయుడు' కావాలని, అవినీతి రహిత భారత కలలను సాకారం చేయడానికి అందరం చేయి చేయి కలిపి అవినీతి అనకొండలను ఆమెడ దూరం తరిమేద్దాం, నీతి నిజాయితీ వర్ధిల్లే సమాజ స్థాపనకు కృషి చేద్దాం.

## విద్యార్థులలో నైతికత నశించిందా!

రోజు రోజుకు విద్యార్థులలో ప్రవర్తన, వేషధారణ వింతగా కనిపిస్తోంది. వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ లేకపోవడం వల్లనే గురువులతో, పెద్దవారితో, అటు తల్లిదండ్రులతో ఎలా మాట్లాడాలో, ఎలా నడుచుకోవాలో, చిన్న వారితో ఎలా ప్రేమగా మెలగాలో తెలుస్తలేదు. సమాజంలో సర్దుబాటు కావడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే విద్యా ర్థులలో విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర మాత్రమే సరిపోదు. పేరెంట్స్, గ్రాండ్ పేరెంట్స్ పాత్ర కూడా చాలా కీలకమే. తలరాతను సైతం మార్చే శక్తి తరగతి గదిలోని ఉపాధ్యాయులకు ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ నేటి కాలంలో చాలా వరకు పాఠశాలలు ర్యాంకులు తెప్పించు కోవడం కోసం పని చేయించుకోవడం, పని ఒత్తిడి, తక్కువ సమయంలో ఎక్కువ సిలబస్ పూర్తి చేయమనడంతో ఉపాధ్యాయులు పాఠ్యంశాలను మాత్రమే బోధిస్తున్నారు. పాఠ్యంశాలతో కలిపి విలువలను బోధిస్తలేరు. అనేక విద్యా కమిటీలు అంతర్గతంగా విలువలు బోధించాలని చెప్పిన అది తరగతి గదిలో సరిగా అమలు కావడం లేదు. ఇలానే కొనసాగితే విలువలకు ప్రత్యేకమైన పీరియడ్లు కేటాయించక తప్పదు. అందుకే ఇకనైనా ఉపాధ్యాయులు తరగతి గదిలోని 45 నిమిషాల సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠంతో అనుసంధానంగా విలువలను కూడా బోధించాలి. ఉరుకు పరుగుల జీవితంలో తల్లి దండ్రులు కాలంతోనే పరిగెడుతున్నారు. పిల్లలకు సకల సౌకర్యాలు కల్పించాలని, విలువైన విద్యను అందించాలని ఆరాటపడుతున్నారు. కానీ విలువలు పెంపొందించడంలో విఫలం అవుతున్నారు. దీనికి కారణం వారు చేసే పనిలో ఒత్తిడి, అధిక భారం, అనేక సమస్యలు చుట్టూ తిరగడం. అయినా ఇవ్వన్ని కాసేపు మర్చిపోయి వారికి దొరికిన కాస్త సమయంలో పిల్లల్ని చేరదీసి వాళ్లతో ప్రేమగా మాట్లాడాలి. సమాజంలో మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వివరించాలి. సమయం దొరికినప్పుడల్లా రీల్స్, పనికి రాని వీడియోలు చూసే బదులు వాళ్లకు నీతి కథలు చెప్పాలి. తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లలు ఉండాలి. దీనివల్ల పిల్లల్లో క్రమశిక్షణను, విలువలను పెంపొందించవచ్చు. పేరెంట్స్, గ్రాండ్ పేరెంట్స్ అనగానే చాలా మంది అనుకునేది వాళ్లు మనకు ఏ ఆస్తులు అందించారు.. ఏ ఆస్తులు అందించలేదని ఆలోచిస్తారు. కానీ ఆస్తుల కన్నా విలువైన విలువలను అందిస్తున్నారన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. నాటి పిల్లల్లో విలువలుండి, నేటి పిల్లల్లో విలువలు లేకపోవడానికి కారణాలు లోతుగా మనం అధ్యయనం చేసినట్లయితే ఆనాటి కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలు.. ఈ కుటుంబాల్లో పిల్లలు తల్లిదండ్రుల కన్నా తాతయ్య, నానమ్మ దగ్గర ఎక్కువ సమయాన్ని గడిపేవారు. దానివల్ల పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించడమే కాకుండా వారు పిల్లలతో ఓపికగా, ప్రేమగా ఉండి అనేక నీతికథలు చెబుతూ వాళ్లను సరైన దారిలో నడిచే విధంగా చూసేవారు. కానీ నేడు చాలామంది చిన్న కుటుంబాలుగానే జీవిస్తున్నారు. అత్తా కోడళ్ల గొడవలు, ఆస్తుల విషయంలో మనస్పర్థలు, ఇంకా ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లిపోవడంతో గ్రాండ్ పేరెంట్స్ నుండి మన పిల్లలు విడిపోతున్నారు. గ్రాండ్ పేరెంట్స్ నుండి పిల్లలే దూరం అవుతున్నారని మనం అనుకుంటున్నాం.. కానీ విలువలకు కూడా దూరం అవుతున్నారు అని మనం ఆలోచించలేక పోతున్నాం. అందువల్ల మన పిల్లలని మన తల్లి దండ్రుల దగ్గర ఉండే విధంగా చూడాలి

## ఘనంగా జన్మదిన వేడుకలు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రాయికోడ్, మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన సంతోష్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం నాడు రాయికోడ్ చౌరస్తా లో స్నేహితులు బంధువులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మరియు మిత్ర బృందం కేక్ కట్ చేసి శాలువా తో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్ల చల్లగా జీవించాలని దీవించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని నన్ను ఆదరించిన మిత్రులకు బంధువులకు ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మొహమ్మద్ మక్సూద్, శివ కుమార్ యాదవ్, బాలాజీ సంతోష్ పాటిల్, నాగేష్ యాదవ్, బస్వరాజ్ యాదవ్, రమేష్ యాదవ్, సందీప్ యాదవ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్ని దీవించారు.

## పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పార్టీ నాయకులు పట్టణ అభివృద్ధిపై మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, వనపర్తి పట్టణానికి కాంగ్రెస్ ప్రభుత్వం 18 కోట్ల 70 లక్షల రూపాయల అభివృద్ధి పనులు సాంక్షన్ చేయించినట్టు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే పదవిలోకి వచ్చిన వెంటనే మేఘా రెడ్డి50 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారని పేర్కొన్నారు.సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాట్లాడుతూ, బీజేపీ నాయకులు అర్థంలేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు బి.కృష్ణ, పి.కృష్ణ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి పట్టణ అభివృద్ధిపై నిరంతరం శ్రద్ధ చూపిస్తున్నారని, ప్రతి వార్డును సమన్వయపరుస్తూ పనులు చేపడుతున్నారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చందర్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాది భాస్కర్‌కు రాష్ట్ర లీగల్ సేల్ బాధ్యతలు



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొండ భాస్కర్‌ను శ్రీ వాసవి సేవా సమితి తెలంగాణ రాష్ట్ర లీగల్ సేల్ అడ్వైజర్ కమిటీ కన్వీనర్‌గా నియమించారు. ఈ నియామక పత్రాన్ని జాతీయ లీగల్ ముఖ్య సలహాదారు రిటైర్డ్ జడ్జి, సుప్రీం కోర్టు న్యాయవాది నేరెళ్ల మాల్యాద్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, చైర్మన్ టీజీ వెంకటేష్, మాల్యాద్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారులు మల్యాల రాజ్‌కుమార్, గోవింద గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలి



**అగ్నిధారన్యూస్ మహబూబ్నగర్** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఎం ఆర్ సి భవనంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగాల సతీష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫెడరేషన్..80.. వసంతాల విద్యా సదస్సు..కార్యక్రమం.. గోడ పత్రిక.. విడుదల చేయడం జరిగింది అన్నారు. హైదరాబాద్ వేదికగా ఈ కార్యక్రమాన్ని అతిపెద్ద స్థాయిలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంక్షేమం కోసం ముఖ్యంగా టెట్.190జీవో తాత్కాలిక డిప్రెషన్ కాకుండా..పూర్తి శాశ్వత మార్గదర్శకాల మార్పుకు. ప్రయత్నం చేయాలని తీర్మానించడం జరిగింది. ...సివిల్ సర్వీస్ జాయింట్ స్టాప్ కౌన్సిల్లో, శాశ్వత సభ్యత్వంగా ఉన్న మనం మన ఉనికిని కాపాడుకుంటూ భవిష్య ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రతి సమస్యను రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ముందు ఉంటూ ప్రభుత్వాన్ని సహకరించేలా డిఏలు, పిఆర్సిలను, మెడికల్ బిల్స్..ముఖ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయడం వంటి అంశాలను చర్చించడం జరిగింది అన్నారు. జరిగింది. ఈ కార్యక్రమంలో కావాలి అశోక్ కుమార్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. మురళి రామ్ రెడ్డి భాస్కర్ యాదగిరి.... ఖాసీం స్వామి రవీందర్ రెడ్డి.

## అభిమాని పాడేమోసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్

**కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటా**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలోనీ మాజీ వార్డు సభ్యుడు పెరుమాళ్ళ చంద్రయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బీ ఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నూతన నివాసానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసి వీడ్కోలు పలికిన మిషన్ భగీరథ మాజీ రాష్ట్ర వైస్ చెర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ పద్మ నర్సింహా ముదిరాజ్ తది తరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలి

**లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండలం అల్లం తోట బావి తండ గ్రామపంచాయతీ కి చెందిన ఇస్లావత్ శంకర్ నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ లో ఒక హోటల్ లో పని చేస్తూ స్నేహితుల మధ్య జరిగిన గొడవలో తీవ్ర గాయాలు కావడంతో ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తండా ప్రజల ద్వారా తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు బాణావత్ శంకర్ నాయక్ కు హుటాహుటిన దానికి సంబంధించిన పోలీస్ స్టేషన్లో మాట్లాడి దాడి చేసిన వాళ్లకు రిమాండ్ చేసే విధంగా మరి చనిపోయిన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా యజమాన్యం నుండి ఖర్చుల నిమిత్తం ఏర్పాటు చేసిన బాణావత్ శంకర్ నాయక్,

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోనీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా యూసుఫ్ గూడ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఇంచార్జ్ గా నియమించిన 230 బూతులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రజా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని, రాష్ట్రంలో కొనసాగుతున్న ఆరు గ్యారంటీలో పథకాలతో ప్రజల్లోకి వెళుతున్నామని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మంగ్లీ రాములు, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, రవీందర్ రావు, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన సంతోష్ యాదవ్ జన్మదిన వేడుకలు




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రాయికోడ్, మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన సంతోష్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం నాడు రాయికోడ్ చౌరస్తా లో స్నేహితులు బంధువులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మరియు మిత్ర బృందం కేక్ కట్ చేసి శాలువా తో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్ల చల్లగా జీవించాలని దీవించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని నన్ను ఆదరించిన మిత్రులకు బంధువులకు ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మొహమ్మద్ మక్సూద్, శివ కుమార్ యాదవ్, బాలాజీ సంతోష్ పాటిల్, నాగేష్ యాదవ్, బస్వరాజ్ యాదవ్, రమేష్ యాదవ్, సందీప్ యాదవ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్ని దీవించారు

## సవన్నా సీడ్స్ కంపెనీ వారి ప్రగతిశీల రైతుల సమావేశం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామం లో సవన్నా సీడ్స్ కంపెనీ వారి ప్రగతిశీల రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు గా డెవలప్మెంట్ మేనేజర్ దేవేందర్ రాణా, రీజినల్ మేనేజర్ జి శ్రీనివాస్, టెరిటరీ మేనేజర్ పత్తి ఆదిత్య కల్వకుర్తి ఎస్ డి ఏ రమేష్ నాయక్ పాలుగొని సవా 7501 స్మార్ట్ రైస్(హైబ్రిడ్) వరి దొడ్డు రకం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు అధిక దిగుబడి పొందడానికి గల విధి విధానాలు క్లుప్తం గా వివరించారు. ఈకార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిచిన బద్దిరాజు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించడం జరిగింది స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22నెలలు గడుస్తున్నాయి విద్యార్థులకు రావల్సిన పెండింగ్ ఫీజు బకాయిల విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండి చేయి చూపిస్తుందని కల్వకుర్తి నియోజకవర్గం విద్యార్థి సంఘం నాయకులు బద్దిరాజు అన్నారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి లో మాట్లాడుతూ. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు. గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావలిసిన రూ.8వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సి ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలోని కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించడం జరిగింది స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22నెలలు గడుస్తున్నాయి విద్యార్థులకు రావల్సిన పెండింగ్ ఫీజు బకాయిల విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండి చేయి చూపిస్తుందని కల్వకుర్తి నియోజకవర్గం విద్యార్థి సంఘం నాయకులు బద్దిరాజు అన్నారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి లో మాట్లాడుతూ. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు. గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావలిసిన రూ.8వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సి ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలోని కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు తలకొండపల్లి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోరుతూ ప్రజలకు సూచనలు. అత్యవసర మైతే తప్ప బయటకు రావద్దు నీటిలో ఉండే వంతెనలు, కట్టలు దాటవద్దు.జలపాతాలు, వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దు. ఇనుప స్తంభాలను వైర్లను తాకవద్దు అన్నారు.పురాతన భవనంలో ఉండవద్దు.అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక. శ్రద్ధ వహించాలి.వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి అని రైతులు చెట్ల కింద కరెంటు వైర్ల కింద ఉండొద్దు. ప్రజలందరూ పైన చెప్పిన అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో వరికుప్పల దేవకమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది వరికుప్పల వెంకటమ్మ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది ఒకే కుటుంబానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ 6000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. సభ్యులకు గౌరీ జువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మరియు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి వాళ్ల తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమి రెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం 10,000 రూపాయలను మరియు అలాగే స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 2000 రూపాయలు ఇరువురి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది కార్యక్రమంలో, స్థానిక మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కాలూరి నరసింహ, దిశా రిపోర్టర్ చంద్రకుమార్, వరికుప్పల యాదయ్య,కడారి యాదయ్య, కాలూరి అశోక్, దాసరి విష్ణు, గండికోట వెంకటయ్య, అంజయ్య, మహేందర్, సాయిబాబా, రమేష్, వెంకట్, సంజీవ, జంగయ్య, బన్నీ, వెంకటయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీగా పడిపోయిన బంగారం ధరలు..!



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు కాస్త ఊరట లభించింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 1,13, 000 ఉండగా.. నేడు రూ. 750 తగ్గి రూ. 1, 12, 250గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 1,23, 280 గా ఉంది. నేడు రూ. 820 తగ్గి రూ. 1, 22, 460 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

## వన్ ప్లస్ నుంచి మరో ఫోన్ వచ్చేస్తోంది



మన భారత మార్కెట్లో రకరకాల మొబైల్ ఫోన్స్ వస్తున్నాయి. ఇందులో సామాన్యులు కూడా కొనుగోలు చేసేలా ఫోన్స్ రావడం గమనార్హం. ముఖ్యంగా వన్ ప్లస్ నుంచి అదిరిపోయే ఫోన్లు ఈ మధ్య వస్తున్నాయి. మార్కెట్ లో ఈ కంపెనీకి మంచి పేరు ఉన్న నేపథ్యంలో జనాలు కూడా కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. ఇలాంటి నేపథ్యంలో వన్ ప్లస్ కంపెనీ నుంచి మరో సరికొత్త మొబైల్ ఫోన్ ఇండియాలో త్వరలో లాంచ్ కానుంది. వన్ ప్లస్ 15 పేరుతో చైనాలో కొత్త మొబైల్ ఫోన్ లాంచ్ చేసింది కంపెనీ. మన ఇండియాలో నవంబర్ రెండవ వారంలో ఈ మొబైల్ ఫోన్ తీసుకువచ్చే ప్లాన్ చేస్తోంది. గత సంవత్సరం వన్ ప్లస్ 13 తీసుకువచ్చిన కంపెనీ, నేరుగా వన్ ప్లస్ 15 కు వచ్చేసింది. వనప్లస్ 14 మోడల్ ను హోల్డ్ లో పెట్టింది. 6.78 అంగుళాల డిస్ప్లే కలిగి ఉన్న ఈ మొబైల్ ఫోన్ ధర 70 వేల వరకు ఉండే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. 50 ఎంపీ ప్రధాన కెమెరా అందిస్తున్నారు. 7300 ఎంఏహెచ్ బ్యాటరీ కూడా కలిగి ఉంటుంది. 120%ష% వైర్డ్ చార్జింగ్ మాత్రమే సపోర్ట్ చేస్తుంది. 8.31 ఎంఎం మందంతో ఉన్న ఈ మొబైల్ 215 గ్రాములు ఉంటుంది. ఆండ్రాయిడ్ 16 ఆధారంగా ఈ ఫోన్ పని చేస్తుంది. వన్ ప్లస్ 13%ూ% ఫోన్ ను ఇది పోలి ఉంటుంది.

# నంచర్ల గ్రామంలో క్షయ నియంత్రణ శిబిరం నిర్వహణ



**అగ్నిదార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడఢ్:** మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉపకేంద్రంలో మంగళవారం క్షయ నియంత్రణ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు, మండల వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన క్షయ వ్యాధి లక్షణాలు గల వ్యక్తులు, క్షయ రోగుల కుటుంబ సభ్యులు, దీర్ఘకాలంగా పొగతాగే వారు మరియు పొగాకు వినియోగదారులు పాల్గొన్నారు. వీరందరికీ ఆరోగ్య పరీక్షలు, తేమడ పరీక్ష నమూనాలు మరియు ఎక్స్-రే పరీక్షలు నిర్వహించబడ్డాయి. మొత్తం 120 మందిపై పరీక్షలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. డాక్టర్ పి. శివాణి మాట్లాడుతూ, "ఈ శిబిరం ద్వారా సమాజంలో ఇప్పటివరకు గుర్తించబడని క్షయ కేసులను వెలికి తీసి, వారికి తగిన చికిత్స అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, వైద్య అధికారి ఎం.ఎల్. హెచ్.పీ లు, డాక్టర్ నిఖిల్ రెడ్డి, డాక్టర్ కిషోర్ కుమార్, జిల్లా క్షయ నియంత్రణ బృంద సభ్యులు హనుమంతు (హెల్త్ ఎడ్యుకేటర్), సూపర్వైజర్లు అంబాదాస్, మన్సూర్ అహ్మద్, ఏఎన్ఎంలు డి.కొండమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో క్షయ వ్యాధి అవగాహన, ప్రారంభ దశలో గుర్తింపు మరియు తగిన చికిత్స పొందడంలో ముందడుగు పడిందని అధికారులు పేర్కొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి



**బిఅగ్నిధార న్యూస్ చిన్నంబావి** మండలం. చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నమారుర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి గుండె జబ్బు మరణించడం జరిగింది. ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నమారుర్ గ్రామానికి చేరుకుని తిరుమల్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు వారి ఇద్దరి ఆడ పిల్లల చదువుకు సహకారం చేస్తానన్నారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామంలో గత పది రోజుల క్రితం చనిపోయిన కుటుంబాలను పరామర్శించారు. జింకల తిరుపతమ్మ జింకల వెంకటమ్మ ఇండ్ల దగ్గరకు వెల్లి కుటుంబ సభ్యులు కలిసి మనోధర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో జూపల్లి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి. మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్. చిన్నంబావి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్. మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్. కాంగ్రెస్ నాయకులు చిదంబర రెడ్డి. చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్. వడ్డేమాన్ బిచ్చన్న. తేజ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ గ్రామాల నాయకులు తదితరులు నివాళులర్పించారు.

# రైతులు దళారుల చేతుల మోసపోకుండా

**పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభం..!**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కమాన్ పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు, డీ. ఎం. వో ప్రవీణ్ రెడ్డి లు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గొల్లపల్లిలో గల పరమేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ లో మంగళవారం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ...**

08 తేమ శాతంతో రూ, 8,110 ల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ రైతులు నష్టపోకుండా ఆదుకుంటుందన్నారు. స్లాట్ బుకింగ్ పద్దతిలో రైతులు పత్తి పంటను మద్దతు ధరకు విక్రాయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ముందుగా కాపాస్ యాఫ్ ను డౌన్ లోడ్ చేసుకుని ఈ యాఫ్ ద్వారా సమీపంలోని జీన్నింగ్ మిల్లులో పత్తి పంటను విక్రాయించాలనుకుంటే స్లాట్ బుకింగ్ చేసుకోవడం ద్వారా ఏ రోజు, ఎన్ని గంటలకు పత్తి విక్రాయించాలనో తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు పత్తి పంటను విక్రయించుకోవచ్చునని వెల్లడించారు. పత్తి పంట పండించే రైతులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. కౌలు దారులు మండల వ్యవసాయ శాఖ అధికారి నుండి కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య, మాజీ సర్పంచులు కటకం రవీందర్, ఆకుల ఓదెలు, శిలారపు అనిత మల్లయ్య,జీన్నింగ్ మిల్లు యజమాను కృష్ణ అగర్వాల్, ఏ. ఎం. సి కార్యదర్శి సురేందర్ లతో పాటు మాజీ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వంద శాతం గ్రౌండింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలి.**

**లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి.**

**ఇందిరమ్మ ఇండ్ల అధికారులతో సమీక్ష.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి అక్టోబర్-28:**జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో 100 శాతం ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100 శాతంమార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని మౌఖికంగా ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.ఆర్.డి.ఓ. కాళిందినీ,డి.పి.ఓ. వీర బుచ్చయ్య ఎంపిడిఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఆర్ పి ల సేవలను వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**మండల, గ్రామ సమాఖ్యలకు ప్రత్యేక శిక్షణ పై సమీక్ష.**



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, అక్టోబర్-28:-**పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సి ఆర్ పి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ- సెర్ప్ సి.ఇ. ఓ. ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా లో వరంగల్ మహా సమాఖ్య ఆధ్వర్యంలో 8 మంది సి. ఆర్. పి ల చే 13 మండలాల్లో 15 మండల సమాఖ్యలకు, 12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణ లు అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, మండల, గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి. ఆర్. పి. ల ద్వారా ఆయా మండలాలలో సంస్థాగత నిర్మాణం, ఆదర్శవంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ కాళిందని ,అదనపు డిఆర్డిఓ బి రవీందర్ ,డి. పి. యం. కే. రవి, జిల్లా సమాఖ్య ఓబీలు, తదితరులు హాజరైనారు.

## దళారుల చేతిలో మోసపోవద్దు

**పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభం..**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కమాన్ పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు, డీ. ఎం. వో ప్రవీణ్ రెడ్డి లు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గొల్లపల్లిలో గల పరమేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ లో మంగళవారం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...08 తేమ శాతంతో రూ, 8,110 ల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ రైతులు నష్టపోకుండా ఆదుకుంటుందన్నారు. స్లాట్ బుకింగ్ పద్దతిలో రైతులు పత్తి పంటను మద్దతు ధరకు విక్రాయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ముందుగా కాపాస్ యాఫ్ ను డౌన్ లోడ్ చేసుకుని ఈ యాఫ్ ద్వారా సమీపంలోని జీన్నింగ్ మిల్లులో పత్తి పంటను విక్రాయించాలనుకుంటే స్లాట్ బుకింగ్ చేసుకోవడం ద్వారా ఏ రోజు, ఎన్ని గంటలకు పత్తి విక్రాయించాలనో తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు పత్తి పంటను విక్రయించుకోవచ్చునని వెల్లడించారు. పత్తి పంట పండించే రైతులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. కౌలు దారులు మండల వ్యవసాయ శాఖ అధికారి నుండి కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య, మాజీ సర్పంచులు శిలారపు అనిత మల్లయ్య, కటకం రవీందర్, ఆకుల ఓదెలు,జీన్నింగ్ మిల్లు యజమానీ కృష్ణ అగర్వాల్, ఏ. ఎం. సి కార్యదర్శి సురేందర్ లతో పాటు మాజీ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రజల చంపడం ఆపండి

**మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి.**
**ఉద్యమాల మిత్రుడు దేవన్న.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఉద్యమాల మిత్రుడు దేవన్న విజ్ఞప్తి.... మిత్రులారా కామ్రేడ్స్ ఈ వార్త కొన్ని భయంకరమైన పెద్ద పెద్ద ఘటనలు నేను పరిశీలించినప్పుడు రాయవలసి వస్తుంది నన్ను మీరు అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాను. ! మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు పార్టీ స్వయానా ముందస్తు ప్రకటించుకోన గన్ డౌన్ చేయడం జరిగింది. గన్ డౌన్ చేసిన కాలమంతా పోలీస్ ల పై దాడుల రాజకీయ హత్యలు పార్టీ వైపు నుంచి ఒక్కటి కూడా జరగలేదు. పార్టీ అనుకున్నట్టు ఈ విషయంలో బాగానే ఉంది. ఈ విషయాల పట్ల నాకు కూడా ఏం అభ్యంతరం లేదు. అదంతా పార్టీ వ్యవహారం కాబట్టి అందులో నేను జోక్యం చేసుకో తలుచుకోలేదు కానీ మధ్య భారతంలో ఇన్ ఫార్మర్స్ పేరుతో కొట్టడం చంపడం అది ఆగలేదు అది కొనసాగింది. !ఇన్ ఫార్మర్స్ ఇచ్చే సమాచారం మూలంగా పార్టీకి నష్టాల నుండి పెద్ద ప్రాణ నష్టాలు జరిగిన చరిత్ర మన ముందు చాలా ఉంది. కానీ మిత్రులారా. పోలీసులు పెట్టే ప్రలోభాలు వాళ్ళ బెదిరింపులు డబ్బులు ఆశతో వారిచ్చే సమాచారంతో నష్టం జరుగుతుంది కాబట్టి పార్టీ వాళ్లను కొట్టడం చంపడం జరుగుతున్న ప్రక్రియ ఇదంతా బాగానే ఉంది ఒక విషయాన్ని గమనించండి.అన్ని తెలిసి రాజకీయ అవగాహన ఉండి కావాలని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న విషయాల పట్ల పార్టీ ఎందుకు ఆదివాసీలకు శిక్షలు విధించినట్లు పార్టీ నుంచి ద్రోహం చేసి బయటకు వచ్చిన వ్యక్తుల పట్ల ఎందుకు శిక్షలు వేయడం లేదు. అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. !ఒక విషయాన్ని ఈ మధ్యకాలంలో చాలామంది ప్రజాసంఘాల మిత్రులు సామాన్య ప్రజలు ఈ విషయాలు కొన్ని చర్చించుకుంటున్నారు, . వేణుగోపాల్ భార్య ఒక బాధ్యత గల నాయకుని భార్య తను కూడా ఒక బాధ్యతల్లో ఉండి పార్టీ తుపాకులు పార్టీ సొమ్ములతో పారిపోయి నడిపించిన తతంగం పార్టీకి తెలిసిందే తుపాకులు ఎత్తుకొని పోయిన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ సోను భార్యను శిక్షిస్తామని ఎందుకు పార్టీ ప్రకటన చేయలేదని ప్రజలు మాట్లాడు కుంటున్నారు. ! అట్లాగే మిత్రులారా సీసీ మెంబెర్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు కమాండర్స్ పార్టీ ఆయుధాలతో లొంగిపోపోడం విషయంపై పార్టీ ప్రజా ద్రోహులుగా విప్లవ ప్రతిఘాత్క వ్యక్తులుగా పార్టీ ఖండించింది అందుకే నేనేమంటానంటే. ఒక చిన్న ఆదివాసి పేదవాడు ఇచ్చే పోలీస్ ఇన్ఫర్మేషన్గ భావించి పార్టీ అనేకమంది పై మరణశిక్షలు విధిస్తున్నారు. విప్లవ ద్రోహులు చేసిన నష్టం ఎంత గోరంగా ఉంటుందో రేపు ఇక ఎంత గోరంగా ఉంటుందో పార్టీకి తెలుసు విప్లవ ద్రోహం చేసిన చేయాలని చూస్తున్న పెద్ద నాయకులను వదిలిపెట్టి ఆదివాసులపై మరణ దండలు కొనసాగిస్తే ఇది ఏ న్యాయం కిందికి వస్తుంది.ఈ విషయం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ లోతుగా ఆలోచించవలసిన అవసరం తప్పకుండా ఉంది. ! ప్రస్తుతం విప్లవ సంక్షోభం గందరగోళం నాయకత్వమే పార్టీకి ద్రోహం తలపెడుతున్న ఈ కాలంలో ఆదివాసి ప్రజలు తెలిసి తెల్వక జరుగుతున్న తప్పులను కొంత సడలిస్తూ వారు నిజంగానే ఇన్ఫార్మర్స్ గ మారి ఉన్నాడనుకుంటే గ్రామాల నుండి ప్రాంతాల నుండి వారిని బహిష్కరిస్తే మంచిది కానీ



విషయం కొంత ఇబ్బందిగా ఉన్నప్పటికీ అట్లా ఆలోచిస్తే ఈ ప్రత్యేక పరిస్థితులలో ఆదివాసి ప్రజల నుండి పార్టీపై గొప్ప విశ్వాసం పెరిగే అవకాశం ఉంటుందని నావ్యక్తిగత అభిప్రాయం.

# నాణ్యమైన ధాన్యం పూర్తి స్థాయిలో కొనాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
**2 రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు.**
**48 గంటలో రైతులకు ధాన్యం డబ్బులు జమ.**
**కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి.**
**ధాన్యం, పత్తి కొనుగోలు పై అధికారులతో సమీక్ష**
**జిల్లా కలెక్టర్.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్-28:-** నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు. 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని, హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని అన్నారు. ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని, 48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని, జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాల పరిధిలో మొక్కజొన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజొన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు. నవంబర్ 7 లోపు కౌలు రైతులు, భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హై సెక్యూరిటీ స్మార్ట్ హైవే...

# మీరు ఏఐ నిఘాలో ఉన్నారు

**హైదరాబాద్ :** దేశంలో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో ఒకటైన హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి త్వరలో 'హై సెక్యూరిటీ స్మార్ట్ హైవే'గా రూపుదిద్దుకోనుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసల రోడ్డును ఆరు వరుసలుగా విస్తరించడంతోపాటు అత్యంత ఆధునిక సాంకేతికతతో డిజిటల్ రోడ్డుగా మార్చనున్నారు. తెలంగాణ పరిధిలోని మల్కాపూర్ అందోల్ మైసమ్మ ఆలయం వద్ద నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనకదుర్గమ్మ గుడి వరకు వరకు దాదాపు 231.32 కిలోమీటర్ల మేర ఈ విస్తరణ జరగనుంది.ఈ భారీ విస్తరణ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 10,391.53 కోట్లు నిధులు అవసరమవుతాయని సమగ్ర ప్రాజెక్టు నివేదికలో అంచనా వేశారు. ఇందులో నిర్మాణ వ్యయం కోసం రూ. 6,775.47 కోట్లు, ఇతర అవసరాల కోసం రూ. 3,616.06 కోట్లు కేటాయించారు. డీపీఆర్ రూపకల్పన దాదాపు పూర్తికావడంతో, వచ్చే ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.రహదారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ రోడ్డును పూర్తిస్థాయిలో స్మార్ట్ హైవేగా తీర్చిదిద్దనున్నారు. దీనికోసం హైవేపై ప్రతి కిలోమీటర్‌కు రెండు వైపులా ఒకటి చొప్పున మొత్తం 231 అత్యాధునిక 360 డిగ్రీల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానం చేస్తారు. స్పీడ్ డిటెక్షన్, రాంగ్ రూట్ వంటి నిబంధనల అతిక్రమణతో పాటు ప్రమాదాలు వంటివి జరిగితే వెంటనే లొకేషన్, కిలోమీటర్ నంబర్‌తో సహా వీడియో వివరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు పంపుతాయి. దీని పర్యవేక్షణకు ప్రత్యేక మానిటరింగ్ కేంద్రాలను హైవేపై ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థను రాష్ట్ర పోలీసు, రవాణా శాఖకు అనుసంధానం చేయడం వల్ల రోడ్డుపై నిరంతరం 24 గంటలు నిఘా



ఉంటుంది.ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్టు గుర్తించిన 38 చోట్ల ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. అలాగే 17 బ్లాక్‌స్పాట్‌ల వద్ద రోడ్ ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రహదారికి ఇరువైపులా వాహనాలు కిందికి పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేస్తారు. సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయడంతోపాటు, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. భవిష్యత్తులో రోడ్డును తవ్వకుండా ఉండేందుకు వీలుగా మంచినీటి సరఫరా, గ్యాస్ పైప్‌లైన్లు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు వంటి అన్ని మౌలిక వసతులను నిర్మాణ సమయంలోనే ఏర్పాటు చేస్తున్నారు.ఈ స్మార్ట్ హైవే విస్తరణ వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలకు గణనీయమైన ఊతమివ్వనుంది. ఈ రహదారి దాదాపు 50 ఇండస్ట్రియల్ పార్కులు, 20 ఎకనామిక్ నోడ్స్, 4 నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లకు అనుసంధానం కానుంది. ఇది రెండు మేజర్ రైల్వే స్టేషన్లు, రెండు విమానాశ్రయాలకు కూడా అనుసంధానంగా మారనుంది. ప్రస్తుతం ఈ రోడ్డుపై రోజుకు 43,742 వాహనాలు తిరుగుతుండగా.. 2048 నాటికి ఈ సంఖ్య 1,71,251కి పెరుగుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

## రేవంత్ సూచనలతో లొంగొపోయాము

## అజ్ఞాతం వీడిన చంద్రన్నా, బండి ప్రకాశ్

**హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీ ముందు మావోయిస్టు కీలక నేతలుప్రసాదరావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ సరెండర్ అయ్యారు. మావోయిస్టు లొంగుబాటులో తెలంగాణ ౹ావిః కీలక ఆపరేషన్ నిర్వహిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చంద్రన్న అజ్ఞాతం వీడారు. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. చంద్రన్న కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా పనిచేశారు. అనారోగ్య పరిస్థితులు.. ఆపరేషన్ కగార్ వల్ల తాము లొంగిపోయామని మావోయిస్టులు చెప్పారు. రేవంత్ సూచనాలతోనే జనజీవన స్రవంతిలోకి వస్తున్నామన్నారు. అయితే ఇది లొంగుబాటు కాదు.. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే వస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎలాంటి డబ్బులు ఆశించడం లేదన్నారు. చాలా మంది చనిపోయారు.. మా సిద్ధాంతం మేరకు ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు జరిగాయని సరెండర్ నక్సలైట్లు తెలిపారు. దేవోజి సీపీఐ మావోయిస్టు కార్యదర్శిగా ఉన్నారు.. ఎవరి మార్గం వాళ్ళు ఎంచుకున్నారు.. మేము ఎంచుకున్నామని బండి ప్రకాష్, చంద్రన్న తెలిపారు. సోని వర్గం మమ్మల్ని వ్యతిరేకేస్తోందని.. మాకు కూడ ప్రజాల మధ్య పనిచేసే క్యాడర్ ఉంది.. దేశమంతా పనిచెయ్యడానికి ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశామని , భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తామని తెలిపారు. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదని వారు తెలిపారు. మా భావాజాలంతో భవిష్యత్తులో మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉందని.. ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనుకున్నా మన్నారు. ఆయుధాలను పార్టీకి ఇచ్చి వచ్చామని తెలిపారు. చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని.. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుండి బయటికి వచ్చి జనజీవన స్రవంతి లో కలిశారని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. పుల్లూరి ప్రసాద్ రావ్ ఏ చంద్రన్నా ది పెద్దపల్లి మండలం , 15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడి గా ఉన్నాడు. మొదట రాడికల్ స్టూడెంట్ గా తన ప్రస్థానాన్ని స్టార్ట్ చేశాడు . 1980 లో కిషన్ జీ కి కొరియర్ గా చేశాడు. 2008 లోనే కేంద్ర కమిటీ మెంబర్ గా చంద్రన్న ఉన్నాడు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీ గా ఉన్నాడని డీజీపీ తెలిపారు. అక్టోబర్ 21 నాడు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతి లో కలిశాడని.. చంద్రన్నా ఆరోగ్యం కూడా సహకరించకాపోవడం తో అజ్ఞాతం వీడారన్నారు.

## గంగాధర పాఠశాల ఇష్యూపై బండి సీరియస్

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా గంగాధరలోని ఒక పాఠశాలలో అటెండర్ చేతిలో విద్యార్థినులు లైంగిక వేధింపులకు గురైన సంఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ విషయంపై కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. వెంటనే కరీంనగర్ గ్రామీణ ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని ఆయన పోలీసులను ఆదేశించారు.గంగాధరలోని పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న యాకుబ్ అనే వ్యక్తి, బాలికల ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా, అసభ్యకరమైన వీడియోలు చూపిస్తూ విద్యార్థినులను లైంగికంగా వేధించినట్లు బాధితులు వాపోయారు. ఈ విషయం బయటకు తెలియడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు.ఈ క్రమంలో దీనిపై స్పందించిన బండి సంజయ్ పోలీసులకు కీలక సూచనలు చేశారు. నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని పోలీసులు ఆయనకు వివరించారు. నిందితుడి వద్ద ఉన్న ఫోన్‌ను, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకోవాలని, అందులోని వీడియోలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాలని బండి సంజయ్ సూచించారు. ఈ ఘటన వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ జరపాలని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## కవితకు అర్వింద్ సలహా

## యాత్రతో తీహార్‌కు వెళ్లండి

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు.అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు.ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ కవిత 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర దాదాపు నాలుగు నెలల పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో తన తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, కేవలం ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతోనే ఆమె ప్రజల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## బోరబండ ప్రచార సభలో

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలు



**బోరబండ :** వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బోరబండ ప్రాంతంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలు ఇప్పుడు ఎంతో అవగాహన కలిగినవారు. ఎవరు నిజంగా సేవ చేస్తున్నారు, ఎవరు మాయమాటలు చెబుతున్నారు అన్నది గుర్తించగలుగుతున్నారు," అని పేర్కొన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్ దంపతులు, వరంగల్ నుంచి వచ్చిన ఉద్యమకారులు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేయడమే కాకుండా, ఉద్యమం పేరుతో కోట్ల రూపాయలు సంపాదించి వైట్ కాలర్ క్రిమినల్స్గా మారిపోయారు. గూండాలు, రౌడీలు అని మాట్లాడే వారు అసలు ప్రజాసేవ భావన లేకుండా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితికి చేరుకున్నారు," అని విమర్శించారు. తనపై 52 కేసులు పెట్టినా ప్రజా సేవను ఆపలేదని ఆయన స్పష్టం చేశారు. "గతంలో దళిత బంధు వంటి పథకాలు కొందరికే పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకున్నాం. అభివృద్ధి, సంక్షేమం అన్నీ ప్రజల ఇళ్లదాకా చేరుతున్నాయి," అని చెప్పారు. అలాగే, "సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేయడమే బీఆర్ఎస్ నాయకుల పని అయింది. ప్రజలు ఇక మోసపోవరు. బోరబండ ప్రజలు తెలివిగా ఆలోచించి నిజాయితీగా పనిచేసే వారిని ఆశీర్వదించాలి," అని పిలుపునిచ్చారు. రాజేందర్ రెడ్డి చివరిగా, "త్వరలోనే దొకే బాస్ కార్డులు పంపిణీ చేయనున్నాం," అని తెలిపారు





# రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబోలో సినిమా

మాస్ జాతర సినిమాతో మూవీ లవర్స్‌కు పక్కా వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు టాలీవుడ్ యాక్టర్ రవితేజ. శుక్రవారం మాస్ జాతర పెయిడ్ ప్రీమియర్ వేయనున్నారు. ఈ చిత్రంతోపాటు కిశోర్ తిరుమల దర్శకత్వంలో కూడా ఆర్‌టీ 76 ప్రాజెక్టును చేస్తున్నాడు. ఈ మూవీ 2026 సంక్రాంతి రిలీజ్‌కు రెడీ అవుతుంది. కాగా ఈ రెండు సినిమాలు విడుదల కాకముందే రవితేజ కొత్త మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఫిలింనగర్‌లో రౌండప్ చేస్తోంది. జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో సూపర్ ఫేం సంపాదించాడు యంగ్ యాక్టర్ నవీన్ పొలిశెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న అనగనగా ఒక రోజు 2026 సంక్రాంతికి విడుదల కానుంది. కాగా ఈ ఇద్దరు సంక్రాంతి హీరోలు కలిసి ఓ సినిమా చేయబోతున్నారట. ధమాకా రైటర్ ప్రసన్నకుమార్ బెజవాడ రవితేజ, నవీన్ పొలిశెట్టి కోసం ఓ కథను సిద్ధం చేసి వారికి వినిపించగా.. ఇద్దరూ స్క్రిప్ట్‌కు బాగా కనెక్ట్ అయ్యారని ఇన్‌సైడ్ టాక్. ఎక్కడికి పోతావు చిన్నవాడా, నా సామి రంగా, నేను లోకల్, దాస్ కా ధమ్‌కీతోపాటు పలు చిత్రాలకు డైలాగ్స్ అందించాడు ప్రసన్న కుమార్ బెజవాడ. రవితేజ, నవీన్ పొలిశెట్టిలో కామిక్ టైమింగ్ విషయానికొస్తే ఎవరి స్టైల్ వారిదే. మరి అంతా అనుకున్నట్టు కుదిరితే రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయడం పక్కా అని చెప్పొచ్చు. మరి ఈ క్రేజీ కాంబోపై రానున్న రోజుల్లో అధికారిక ప్రకటన ఏమైనా వస్తుందనేది చూడాలి. మరి ఈ ఇద్దరిని డైరెక్ట్ చేసేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది.

# దాదాసాహెబ్ ఫాల్కే సలహా బోర్డ్ సభ్యురాలిగా సుధారెడ్డి



దాదా సాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సలహా బోర్డ్ సభ్యురాలిగా ప్రముఖ వ్యాపారవేత్త, సాంస్కృతిక రాయబారి సుధారెడ్డిని నియమితులయ్యారు. ఈమె కాకుండా బోర్డ్‌లో హిందూజా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ కల్నల్ పి.సి. సూద్, బరోడా మహారాణి హెచ్.హెచ్. రాధికరాజే గైక్వాడ్, వి.ఎం. సల్గావ్కార్ కార్పొరేషన్ చైర్మన్ దత్తరాజ్ సల్గావ్కార్, ఇండియన్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా, ఇండియన్ కొరియోగ్రాఫర్ షియామక్ దావర్, దాదాసాహెబ్ ఫాల్కే ముని మనవరాలు గిరిజా ఫాల్కే మరాఠే, ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖలో గౌరవనీయ సాంస్కృతిక నిపుణుడు %డ% మాజీ సెన్సార్ బోర్డు జ్యూరీ భావనా మర్చంట్, సినీపోలిస్ ఇండియా ఫిల్మ్ ప్రోగ్రామింగ్ %డ%డిస్ట్రిబ్యూషన్ హెడ్ మయాంక్ ష్రాఫ్ మరియు భారత ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖలో క్రియేటివ్ ప్రొడ్యూసర్ %డ% మాజీ సెన్సార్ బోర్డు జ్యూరీ జ్యోతి బధేకా తదితరులు ఉన్నారు. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే వారసత్వంలో డీపీఐఎఫ్ఎఫ్ సలహా బోర్డ్.. సాంస్కృతిక ప్రతిష్టకు నిలయంగా ఉద్భవించింది. కళాకారులు, చిత్రనిర్మాతలు, పరిశ్రమ నాయకులను నిరంతరం గౌరవిస్తూనే సినిమా రంగంలో ప్రపంచ కేంద్రంగా భారతదేశం యొక్క స్థాయిని బలోపేతం చేస్తుంది. ఇకపోతే అక్టోబరు 29-30వ తేదీల్లో ముంబై వేదికగా దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్రోత్సవ అవార్డులు-2025 కార్యక్రమం జరగనుంది.

# 10 రోజుల్లో రూ. 55 కోట్లు.. బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న ధ్రువ్ విక్రమ్ 'బైసన్'





తమిళ అగ్ర నటుడు విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన 'బైసన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఈ చిత్రం విడుదలైన 10 రోజుల్లోనే రూ. 55 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు మారి సెల్వరాజ్ తెలుపుతూ.. బైసన్ రన్ ఇంకా కొనసాగుతుంది. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు అంటూ రాసుకోచ్చాడు. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో రెండో వారంలో ఈ చిత్రానికి భారీగా స్క్రీన్స్ పెరిగాయి. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళలో థియేటర్లు పెరగడంతో మంచి కలెక్షన్లు రాబడుతుంది ఈ చిత్రం. ధ్రువ్ విక్రమ్, అనుపమా పరమేశ్వరన్ జోడీగా నటించిన ఈ సినిమాకు మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను పా.రంజిత్ నీలం ప్రొడక్షన్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, శాంతి సినిమాస్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించాయి. పశుపతి, రజిషా విజయన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు.

# అల్లు అర్జున్- అట్లీ మూవీ.. హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్



పుష్ప -2 బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత అల్లు అర్జున్ మరో భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో ఆయన జతకట్టారు. వీరిద్దరి కాంబోలో తొలిసారి వస్తోన్న సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై కొన్ని నెలలుగా చర్చ నడుస్తూనే ఉంది. ఇప్పటికే ఈ మూవీలో బాలీవుడ్ భామ దీపికా పదుకొణెను ఎంపిక చేసినట్లు వార్తలొచ్చాయి. అంతే కాకుండా మరో ముగ్గురు రష్మిక, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ కూడా నటిస్తున్నారని టాక్ నడిచింది. ఈ నేపథ్యంలోనే తాజాగా హీరోయిన్‌కు సంబంధించిన మరో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌లో సీతారామం బ్యూటీ హీరోయిన్‌గా కన్‌ఫామ్ అయినట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మృణాల్ షూట్‌లో కూడా పాల్గొన్నారని లేటేస్ట్ అప్‌డేట్. అంతేకాకుండా అల్లు అర్జున్‌తో కీలక సన్నివేశాలు షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ కాంబోలో మృణాల్ ఎంట్రీలో మూవీపై మరింత బజ్ ఏర్పడింది. ఇప్పటికే ఈ సినిమాకు హాలీవుడ్ టచ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ మూవీలో హాలీవుడ్ హీరో విల్ స్మిత్ సైతం నటిస్తున్నట్లు కూడా వార్తలొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ మరికొందరిని హాలీవుడ్ పరిశ్రమకు చెందిన నటీనటులను ఈ మూవీ కోసం తీసుకోనున్నట్లు తెలిసింది. ఈ సినిమాను దాదాపు రూ. 800 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.




# ఈ సారి మామూలుగా ఉండదు'.. డకాయిట్ కొత్త రిలీజ్ డేట్

టాలీవుడ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తోన్న ఇంటెన్స్ యాక్షన్ ప్రేమకథా చిత్రం డకాయిట్ ఇప్పటికే రిలీజ్ తేదీ ప్రకటించినా అనివార్య కారణాలతో వాయిదా పడుతూనే వస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ నుంచి కోలీవుడ్ భామ శృతిహాసన్ అనూహ్యంగా తప్పుకుంది. ఇది కూడా సినిమా ఆలస్యానికి కారణం కావొచ్చని తెలుస్తోంది. ఆ తర్వాత సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఈ మూవీలో హీరోయిన్‌గా చేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్‌మస్ సందర్భంగా రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ వారు అనుకున్న తేదీ ప్రకారం కుదరకపోవడంతో తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు డకాయిట్ మేకర్స్. వచ్చే ఏడాది ఉగాది కానుకగా డకాయిట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సారి మామూలుగా ఉండదు.. వెనక్కి తిరిగి చూసేదే లేదు' అంటూ అడివి శేష్ మూవీ పోస్టర్‌ను పంచుకున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో డకాయిట్ సందడి చేయనుందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. దీంతో అడివి శేష్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ మూవీని షానీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. అడివి శేష్ నటించిన 'క్షణం', గూఢచారితో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామేన్‌గా చేసిన షానీల్ డియో ఈ మూవీతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. కాగా.. ఇప్పటికే ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com